JAYABHERIDAILY.COM

జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రభాత జయభేరి

ఎడిటర్ మోతె రఘు తిరుపతి రెడ్డి

ప్రజల పక్షాన అక్షర యజ్ఞం

మేడ్చల్ - మల్కాజిగిరి | సోమవారం 09-02-2026

Medchal - Malkajgiri | Monday 09-02-2026

Follow: jayabherinews

సంపుటి : 02 | సంచిక : 254

పేజీలు : 8 | వెల : 5

Vol. 02 | Issue 254 | Pages : 8 | ₹: 5



విలేకర్లు కావలెను

మీకు జర్నలిజంలో ఆసక్తి ఉందా?

సమస్యల్ని ప్రశ్నించేందుకు సరైన అస్త్రం కోసం ఎదురు చూస్తున్నారా?

మీకు అవకాశం కల్పించేందుకు మేము సిద్ధంగా ఉన్నాం..!

ప్రభుత్వానికి ప్రజలకి మధ్య వారధిగా ఉంటూ..

డిజిటల్ మీడియా రంగంలో సరికొత్త హంగులతో మీ అరచేతిలో...

"జయభేరి" తెలుగు దినపత్రిక.. నీకో చక్కని వేదికగా నిలుస్తుంది...

9391 544 889 call me

jayabheripaper@gmail.com




## ఇందిరమ్మ ఇళ్ల కోసం ఎదురుచూసేవారికి భారీ శుభవార్త




- 20 లక్షల ఇందిరమ్మ ఇళ్లు కట్టించాం
- తొలి విడతగా 3 లక్షల ఇళ్ల ను మంజూరు
- గత 5 ఏళ్లల్లో ఎవరికైనా ఇల్లు వచ్చిందా?

**జయభేరి, హైదరాబాద్ :**

మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి ఆదివారం భూపాలపల్లి జిల్లాలో గణపురం మండలం చెల్పూర్ పరిధిలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఇందిరమ్మ ఇళ్ల కోసం ఎదురుచూస్తున్నవారికి రేవంత్ శుభవార్త అందించారు. రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల మంజూరుపై రేవంత్ కీలక ప్రకటన చేశారు. ఏప్రిల్ తర్వాత కొత్త ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తామంటూ ప్రకటించారు. రాష్ట్రంలో ఇందిరమ్మ ఇళ్ల కోసం లక్షలమంది దరఖాస్తు చేసుకోగా.. విడతల వారీగా ప్రభుత్వం మంజూరు చేస్తోంది. తొలి విడతగా 3 లక్షల ఇళ్లను మంజూరు చేయగా.. రెండో విడత జాబితా కోసం లక్షలమంది ఎదురుచూస్తున్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఎవరికైనా డబుల్ బెడ్ రూం ఇల్లు వచ్చిందా? అని రేవంత్ ప్రశ్నించారు. కేసీఆర్, కేటీఆర్, హరీశ్ రావు, కవితకు మాత్రం ఫామ్‌హౌస్‌లు వచ్చాయని విమర్శించారు. దక్షిణ కుంభమేళాగా సమ్మక్క సారలమ్మ జాతరను జరుపుకున్నామని, రాష్ట్ర చరిత్రలోనే అత్యంత అట్టాహాసంగా నిర్వహించామన్నారు.

**20 లక్షల ఇందిరమ్మ ఇళ్లు కట్టించాం**

కేసీఆర్, మోదీని చూసి ఓటేయాలని బీఆర్ఎస్, బీజేపీ అడుగుతున్నాయని, గల్లీలో వచ్చే సమస్యలను కూడా మోదీ వచ్చి తీరుస్తారా? అంటూ రేవంత్ ప్రశ్నించారు. మన వారిని గెలిపిస్తే ఇక్కడే ఉంటారని, మన సమస్యలు తీరుస్తారని అన్నారు. కేసీఆర్, మోదీని చూసి ఓటేస్తే మోసపోతారని, తాము రెండేళ్లల్లో మున్సిపాలిటీలకు రూ.17,442 కోట్లు ఇచ్చామన్నారు. 2004,14 కాలంలో తాము 20 లక్షల ఇందిరమ్మ ఇళ్లను కట్టించి ఇచ్చామని, గత 5 ఏళ్లల్లో ఎవరికైనా ఇల్లు వచ్చిందా? అని ప్రశ్నించారు. కేసీఆర్‌కు పేదల పట్ల ఎలాంటి పట్టింపు లేదన్నారు. ఇందిరమ్మ ఇళ్లు ఉన్న గ్రామాల్లో ఓట్లన్నీ కాంగ్రెస్‌కు వస్తాయని అనాడే చెప్పానని, ఇప్పుడు అది నిజమైందని తెలిపారు.



కొన్ని జిల్లాలను రద్దు చేస్తారని, సింగరేణి మెడికల్ బోర్డును రద్దు చేస్తారంటూ జరుగుతున్న తప్పుడు ప్రచారంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా స్పష్టతనిచ్చారు. ఏ జిల్లాను తొలగించడం గానీ, కొత్త జిల్లాను ఏర్పాటు చేసే ఆలోచనగానీ ప్రభుత్వ పరిశీలనలో లేదన్నారు. సింగరేణి మెడికల్ బోర్డు రద్దు చేస్తారంటూ కొందరు తప్పుడు విష ప్రచారం చేస్తున్నారని అన్నారు. అలాంటి ఆలోచనలే ప్రభుత్వం చేయడం లేదని స్పష్టం చేశారు.

జయశంకర్ భూపాలపల్లి జిల్లా, రేగొండ మండలం, కొడవటంచ గ్రామంలో శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారిని దర్శించుకుని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముఖ్యమంత్రి రాక సందర్భంగా అర్చకులు పూర్ణకుంభ స్వాగతం పలికారు. ప్రత్యేక పూజల అనంతరం ఆశీర్వచనం అందించారు. దేవాలయ అతిథి గృహంతో పాటు ఇతర అభివృద్ధి పనులను ముఖ్యమంత్రి ప్రారంభించారు. దేవాలయ ప్రాంగణంలో మొక్కను నాటారు.

## కొత్త జిల్లాల ఆలోచన లేదు

- జయశంకర్ భూపాలపల్లి జిల్లాను రద్దు చేస్తారంటూ తప్పుడు విష ప్రచారం
- సింగరేణి మెడికల్ బోర్డు రద్దు చేస్తారంటూ కొందరు తప్పుడు విష ప్రచారం
- భూపాలపల్లిని అభివృద్ధి పథంలో నడిపిస్తాం
- ఉమ్మడి వరంగల్ జిల్లాలోని మున్సిపాలిటీల్లో వివిధ అభివృద్ధి పనుల కోసం రూ. 6,116 కోట్లు
- 'సమ్మక్క - సారలమ్మ జిల్లా మహిళా సమాఖ్య'కు రూ. 205 కోట్ల బ్యాంకు లింకేజీ చెక్కు

**జయభేరి, భూపాలపల్లి జిల్లా :**

"ప్రజా పాలన - ప్రగతి బాట" కార్యక్రమంలో భాగంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా చెల్పూరు గ్రామంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి ప్రసంగిస్తూ, జిల్లాల పునర్వ్యవస్థీకరణ, సింగరేణి మెడికల్ బోర్డు అంశాలపై స్పష్టతనిచ్చారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాను రద్దు చేస్తారంటూ తప్పుడు విష ప్రచారం చేస్తున్నారు. 4 కోట్ల తెలంగాణ ప్రజలకు స్పష్టంగా చెప్పదలుచుకున్నా. ఏ జిల్లాను తొలగించడం గానీ, కొత్త జిల్లాను ఏర్పాటు చేసే ఆలోచన గానీ ప్రభుత్వ పరిశీలనలో లేదు. ఎక్కడైనా జిల్లాల్లో పునర్వ్యవస్థీకరించాలి లేదా రేషనలైజేషన్ చేయాలంటే బహిరంగంగా ప్రజలకు చెప్పి శాసనసభలో చర్చించి, ప్రతిపక్షాల సూచనలు తీసుకున్న తర్వాతనే జిల్లాల గురించి ఆలోచనలు చేస్తాం. ఎవరెన్ని కుట్రలు పన్నినా, ఎవరెన్ని అపోహలు సృష్టించినా, భూపాలపల్లి ప్రాంతం చైతన్యవంతమైన ప్రాంతం, కుట్రలు కుతంత్రాలతో తప్పుడు ప్రచారం చేస్తున్నారో వారిని పసిగట్టగలిగే శక్తి భూపాలపల్లి ప్రజలకు ఉంది. భూపాలపల్లిని అభివృద్ధి పథంలో నడిపిస్తాం" అని వివరంగా చెప్పారు. సింగరేణి మెడికల్ బోర్డుకు సంబంధించి జరుగుతున్న ప్రచారాన్ని ఖండించారు. "ఆదిలాబాద్ నుంచి ఖమ్మం వరకు సింగరేణి పరీవాహక ప్రాంతంలో

...మిగతాది 2 లో

## క్లైమాక్స్‌కు చేరిన మున్సిపల్ ఎన్నికల ప్రచారం




## హోరాహోరీగా నేతల ప్రచారం

- ప్రధాన పార్టీల అభ్యర్థులు పాదయాత్రలు.. బైక్ ర్యాలీలు.. ఇంటింటి ప్రచారం
- అభ్యర్థులు ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు ఆఖరి ప్రయత్నం
- ఈ నెల 11న ఉదయం 7 నుంచి సాయంత్రం 5 గంటలవరకు పోలింగ్... 13న కౌంటింగ్

**జయభేరి, హైదరాబాద్ :**

తెలంగాణ మున్సిపల్ ఎన్నికల ప్రచారం క్లైమాక్స్‌కు చేరుకుంది. సోమవారం సాయంత్రం ఐదు గంటలతో ఎన్నికల ప్రచార హోరు ముగియనుంది. రెండు వారాలుగా ప్రధాన పార్టీల ప్రచారపర్వం రాష్ట్రవ్యాప్తంగా పండుగ వాతావరణాన్ని తలపిస్తోంది. సాయంత్రంతో ప్రచారానికి తెరపడుతుండటంతో అభ్యర్థులు ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు ఆఖరి ప్రయత్నాల్లో మునిగిపోయారు. ప్రచారానికి కొన్ని గంటల సమయం మాత్రమే మిగిలి ఉండటంతో అన్ని పార్టీల అగ్రనేతలు క్షేత్రస్థాయిలో ప్రచారం నిర్వహిస్తున్నారు. 5 నుంచి 6 మున్సిపాలిటీలను చుట్టేస్తూ సుడిగాలి ప్రచారంతో ఓటర్లను ఆకర్షించే ప్రయత్నం చేస్తున్నారు. సీఎం రేవంత్ రెడ్డి బహిరంగసభల ద్వారా ప్రచారం నిర్వహిస్తూ కాంగ్రెస్ కార్యకర్తల్లో జోష్ నింపుతున్నారు. ఇటు మంత్రులు, కాంగ్రెస్ ఎమ్మెల్యేలు రోడ్‌షోలు, సుడిగాలి పర్యటనలతో ప్రచారం హోరెత్తిస్తున్నారు. బీఆర్ఎస్ తరపున ప్రచార బరిలోకి దిగిన కేటీఆర్, హరీష్ రావు రాష్ట్ర వ్యాప్తంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. మాజీ మంత్రులు, బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు సొంత నియోజకవర్గాల్లో ప్రచారంపై దృష్టి పెట్టారు. బీజేపీ ప్రచారంలో కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్, రాంచందర్ రావులతో పాటు పక్క రాష్ట్రాల నుంచి వచ్చిన ప్రముఖ నేతలు చేస్తున్న ప్రచారం ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది. మహారాష్ట్ర సీఎం ఫడ్నవీస్, మాజీ ఎంపీ

...మిగతాది 2 లో





జయభేరి

తెలుగు దినపత్రికలో ప్రకటనల కోసం సంప్రదించగలరు.

www.jayabheridaily.com

Cell: 9391 544 889




## చెరువు గట్టుపై రక్తపు మడుగులో పడి ఉన్న చిన్నారి

- ఆడుకోవడానికి వెళ్లిన ఆరేళ్ల బాలిక..

**జయభేరి, బీహార్ :**

బీహార్‌లోని దర్భాంగాలో ఒక భయంకరమైన సంఘటన వెలుగులోకి వచ్చింది. అక్కడ ఆరేళ్ల బాలికపై లైంగిక దాడికి పాల్పడి, ఆపై అత్యంత పాశవికంగా హతమార్చారు దుండగులు.ఆ బాలిక ఇంటికి పొరుగున ఉంటున్న వికాస్ మహతో ఈ ఘాతుకానికి ఒడిగట్టి పారిపోయాడు.



2 లో




2 లో

## దేశవ్యాప్తంగా నిలిచిపోయిన ఓలా.. ఉబర్ సేవలు...

**జయభేరి, హైదరాబాద్ :**

ఓలా, ఉబర్, ర్యాపిడో వాహనాల సర్వీసులు కొంత సేపు నిలిచిపోయాయి. దేశవ్యాప్తంగా క్యాబ్ ఆటో బైక్‌టాక్సీ సర్వీసులకి అంతరాయం ఏర్పడింది.

మొదటిపేజీ తరువాయి

## కొత్త జిల్లాల ఆలోచన లేదు

వేలాది సింగరేణి కార్మిక కుటుంబాలున్నాయి. కార్పొరేట్ మెడికల్ బోర్డును రద్దు చేస్తుందని, వారసత్వ ఉద్యోగాలు, ఉపాధి అవకాశాలు పోతాయని కొందరు తప్పుడు, విష ప్రచారం చేస్తున్నారు. అసలు ఈ ఆలోచనలు ఎక్కడి నుంచి వచ్చాయో అర్థం కావడం లేదు. సింగరేణి మెడికల్ బోర్డు రద్దు చేయాలన్న ఆలోచనే ప్రభుత్వం చేయడం లేదు. కార్మికుల ప్రయోజనాల కోసం ప్రభుత్వం చేస్తుంది తప్ప, కార్మికులకు నష్టం కలిగే ఏ నిర్ణయం తీసుకోదు. సింగరేణి గని కార్మికులు తమ భుజాలపై మోసి ఈ ప్రభుత్వాన్ని నిలబెట్టారు" అని ముఖ్యమంత్రి విడమరిచి చెప్పారు. 2027లో నిర్వహించబోయే పుష్కరాల గురించి ముఖ్యమంత్రి వివరిస్తూ, ఆదిలాబాద్ నుంచి ఖమ్మం వరకు గోదావరి పరీవాహక ప్రాంతంలోని బాసర నుంచి భద్రాచలం వరకు ప్రతి ఆలయాన్ని పర్యాటక పుణ్యక్షేత్రాలుగా తీర్చిదిద్దుతాం. అటవీ ప్రాంతాల్లో రిసార్టులను నిర్మించి పర్యాటక ప్రాంతాలుగా అభివృద్ధి చేస్తాం. గతేడాది సరస్వతి పుష్కరాలను అద్భుతంగా నిర్వహించుకున్నాం. అలాగే, వెయ్యేండ్లు గుర్తుండే విధంగా మేడారంను తీర్చిదిద్దుకుని సమ్మక్క - సారలమ్మ జాతరను దక్షిణ కుంభమేళాగా గొప్పగా నిర్వహించాం. మేడారం జాతరకు 2 కోట్ల మంది దర్శించుకున్నారు" అని చెప్పారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని మున్సిపాలిటీల్లో వివిధ అభివృద్ధి పనుల కోసం రూ. 6,116 కోట్లను కేటాయించామని వాటి వివరాలను వెల్లడించారు. తెలంగాణ తొలి, మలి విడత పోరాటంలో వరంగల్ జిల్లా ప్రజలు, కాకతీయ, ఉస్మానియా యూనివర్సిటీల పాత్ర, ప్రొఫెసర్ జయశంకర్ పాత్రను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గుర్తుచేశారు. ఈ బహిరంగ సభ వేదిక నుంచి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 'సమ్మక్క సారలమ్మ జిల్లా మహిళా సమాఖ్య'కు రూ. 205 కోట్ల బ్యాంకు లింకేజీ చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, కొండా సురేఖ, పొంగులేటి శ్రీనివాస రెడ్డి, స్థానిక శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావుతో పాటు ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ఓలా.. ఉబర్ సేవలు...

కనీస చార్జీలు డ్రైవర్ల పని పరిస్థితులపై తమ సమస్యలకు పరిష్కారం కోసం గిగ్ వర్కర్లు దేశవ్యాప్త స్ట్రైక్‌కు పిలుపునిచ్చారు. 'ఆల్ ఇండియా బ్రేక్ డౌన్' పేరుతో నిరసనలో రైడర్లందరూ ఉదయం 6 గంటల పాటు యాప్ నుంచి లాగ్‌అవుట్ అయ్యారు. తెలంగాణ గిగ్ అండ్ ప్లాట్‌ఫామ్ వర్కర్స్ యూనియన్ నేతృత్వంలో జరుగుతున్న ఈ పోరాటానికి జాతీయ కార్మిక సంఘాలు మద్దతు తెలిపాయి. ముఖ్యంగా అగ్రిగేటర్ సంస్థలు ఇష్టానుసారంగా ఛార్జీలను నిర్ణయిస్తూ డ్రైవర్లను శ్రమదోపిడీకి గురిచేస్తున్నాయని యూనియన్ ఆరోపిస్తోంది. క్యాబ్ సేవలను నియంత్రించేందుకు తీసుకొచ్చిన 'మోటార్ వెహికల్ అగ్రిగేటర్ గైడ్‌లైన్స్2025' అమల్లో ఉన్నప్పటికీ ఇష్టానుసారంగా చార్జీలు నిర్ణయిస్తున్నాయనీ, ప్రభుత్వం కనీస ఛార్జీలను నోటిఫై చేయకపోవడం వల్ల డ్రైవర్ల ఆదాయం దారుణంగా పడిపోయిందని అంటున్నారు. అంతేకాకుండా, ప్రైవేట్ నంబర్ ప్లేట్ వాహనాలను కమర్షియల్ అవసరాలకు వాడటం వల్ల లైసెన్స్ ఉన్న డ్రైవర్ల ఉపాధి దెబ్బతింటోందని, దీనిపై తక్షణమే నిషేధం విధించాలని వారు డిమాండ్ చేస్తున్నారు. తాజాగా విడుదలైన 'ఎకనామిక్ సర్వే 2025 26' సైతం గిగ్ వర్కర్ల దయనీయ స్థితిని ఎత్తిచూపింది. దేశంలో సుమారు 40 శాతం మంది గిగ్ వర్కర్లు నెలకు రూ. 15,000 కంటే తక్కువ ఆదాయంతో సరిపెట్టుకుంటున్నట్లు సర్వే తెలిపింది. మరోవైపు, కేంద్ర ప్రభుత్వం ఇటీవల 'భారత్ టాక్సీ' అనే సహకార ఆధారిత ప్లాట్‌ఫామ్‌ను ప్రారంభించడం ఈ రంగంలో కొత్త చర్చకు దారితీసింది.

## చెరువు గట్టుపై రక్తపు మడుగులో పడి ఉన్న చిన్నారి

సమాచారం అందుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఎట్టకేలకు నిందితుడిని అదుపులోకి తీసుకుని రిమాండ్‌కు తరలించారు. దర్భాంగా యూనివర్సిటీ పోలీస్ స్టేషన్ పరిధిలోని పట్వా పోఖర్‌లో ఈ దారుణ ఘటన జరిగింది. ఆడుకోవడానికి వెళ్ళిన ఆరేళ్ల బాలిక కనిపించకుండాపోయింది. రాత్రి అయినా ఇంటికి రాకపోయేసరికి కంగారుపడ్డ కుటుంబ సభ్యులు ఆమె కోసం ఇరుగు పొరుగు ఇళ్లలో వెతికారు. బాలిక కనిపించకపోవడంతో, కుటుంబ సభ్యులు ఆమె కోసం గ్రామంలో వెతకడం ప్రారంభించారు. చివరికి ఒకచోట వీధి కుక్కలు మొరుగుతుండడంతో కుటుంబ సభ్యులు అనుమానం వచ్చి ఆ వైపు పరిగెత్తారు. అప్పుడు ఆ బాలిక చెరువు ఒడ్డున గోడకు అవతలి వైపు రక్తంతో తడిసి నేలపై అపస్మారక స్థితిలో పడి ఉంది. ఆమె విగతజీవిగా పడి ఉండటం చూసి, కుటుంబసభ్యులు తల్లడిల్లిపోయారు. ఆ తరువాత, స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. సమాచారం అందుకున్న వెంటనే, యూనివర్సిటీ పోలీస్ స్టేషన్ ఇన్‌చార్జ్ పోలీసు బలగాలతో సంఘటనా స్థలానికి చేరుకున్నారు. దర్భాంగా ఎస్ఎస్‌పి జగన్నాథ్ రెడ్డి స్వయంగా రంగంలోకి దిగారు. ఎఫ్ఎస్ఎల్, సైబర్ సెల్, ప్రత్యేక పోలీస్ బృందాలతో సంఘటనా స్థలానికి చేరుకుని దర్యాప్తు ప్రారంభించారు. దర్యాప్తులో, 6 - 7 సంవత్సరాల వయస్సు గల ముగ్గురు బాలికలు ఒక చెరువు దగ్గర కలిసి ఆడుకుంటున్నట్లు తేలింది. నిందితులు ఆ బాలికలలో ఒకరిని పట్టుకుని, చీకటిలోకి తీసుకెళ్లి, లైంగిక దాడి చేసి, ఆపై హత్య చేసి పారిపోయారు. ఈ సంఘటన గురించి విచారించినప్పుడు, ఆ అమ్మాయిలు నిందితుడి గుర్తుపట్టామని చెప్పారు. పోలీసులు సిసిటివిలో అతని ముఖాన్ని చూపించిన తర్వాత, వికాస్ మహతోను నేరస్థుడిగా నిర్ధారించారు. పోలీసులు అతని ఇంటి నుండి అతన్ని అరెస్టు చేశారు. నిందితుడి దుస్తులపై రక్తపు మరకలు ఉన్నాయని, తమదైన శైలిలో విచారించడంతో నేరం అంగీకరించినట్లు పోలీసులు తెలిపారు. ఆరేళ్ల బాలిక మృతదేహం లభ్యమైందని, దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు పేర్కొన్నారు. నిందితుడిని కఠినంగా శిక్షించాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు.

## హోరాహోరీగా నేతల ప్రచారం

నవనీత్ కౌర్ బీజేపీ తరపున ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇటు అన్ని ప్రధాన పార్టీల అభ్యర్థులు పాదయాత్రలు, బైక్ ర్యాలీలు, ఇంటింటి ప్రచారంతో హోరెత్తిస్తున్నారు. మున్సిపల్ ఎన్నికల కోసం రాష్ట్ర ఎన్నికల సంఘం భారీ ఎత్తున భద్రతా ఏర్పాట్లు చేస్తోంది. ఎన్నికలు పారదర్శకంగా, శాంతియుతంగా నిర్వహించడమే లక్ష్యంగా రాష్ట్రవ్యాప్తంగా స్మార్ట్ నిఘా వ్యవస్థను సిద్ధం చేస్తోంది. ఈ నెల 11న ఉదయం 7 నుంచి సాయంత్రం 5 గంటలవరకు 116 మున్సిపాల్టీలు, 7 కార్పొరేషన్లకు పోలింగ్ జరుగనుంది. 13న కౌంటింగ్ నిర్వహిస్తారు. 100శాతం వెబ్ కాస్టింగ్ ద్వారా పోలింగ్‌ను పర్యవేక్షిస్తామని ఇప్పటికే రాష్ట్ర ఎన్నికల కమిషనర్ ప్రకటించారు. హైదరాబాద్‌కు చెందిన ఓ ప్రైవేటు సంస్థ రాష్ట్ర ఎన్నికల సంఘంతో సమన్వయం చేసుకుంటూ 30 జిల్లాల్లోని అన్ని పోలింగ్ కేంద్రాల్లో 11,000 కంటే ఎక్కువ స్మార్ట్ కెమెరా యూనిట్లను ఏర్పాటు చేస్తోంది. రెండు వారాలుగా హోరా హోరీగా జరిగిన పార్టీల ప్రచార పర్వంతో పురపాలికల ఓటర్లు ఏ పార్టీకి పట్టం కడతారో ఈ నెల 13న కౌంటింగ్‌లో తేలిపోనుంది.

## జ్యూయలరీ షాప్ లో ఉంగరాల బాక్స్ ఎత్తుకెళ్లిన దొంగ

జయభేరి, ఖమ్మం :

ఖమ్మం జిల్లా పెనుబల్లి మండలం వీఎం బంజర్ లోని ఓ జ్యూయలరీ షాపులో ఉంగరాల బాక్స్ తో పరారైన దొంగ. ఆచారి జ్యూయలరీ షాప్ యజమాని భోజనం చేసేందుకు లోనికి వెళ్లగా అదే అదునుగా భావించి షాప్ కి వచ్చిన ఓ గుర్తు తెలియని దొంగ డిస్ప్లే లోని ఓ ఉంగరాల బాక్స్ ని సంచిలో పెట్టుకొని బయటకు వెళుతుండగా అదే సమయంలో వచ్చిన యజమాని భార్య ఉంగరాల బాక్స్ ఎత్తుకెళ్తున్నాడని గుర్తించి అతని వెనక పరుగులు పెట్టినా అతడు కనపడకుండా పారిపోయాడు. దొంగతనం చేసిన దృశ్యాలు సిసి కెమెరాలలో రికార్డ్ అయ్యాయి.. సుమారు 6 లక్షల విలువ కలిగిన 36 గ్రాముల బంగారం దొంగ ఎత్తుకెళ్లినట్లు అనుమానం.

# స్థానిక ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యేలు

# పైరవీలల్లో పీఏలు



- పోలీస్ స్టేషన్, రెవెన్యూ ఆఫీసుల్లో "పిఎ ల" హడావుడి..!
- ఎమ్మెల్యే చెప్పాడంటే ఎస్ఐ, సీఐ లతోపాటు ఎమ్మార్వో చచ్చినట్టు వినాల్సిందే...!
- ఆర్ ఐ, కింది రెవెన్యూ సిబ్బంది వారి పనితీరు ఇక చెప్పాల్సిన అవసరమే లేదు..?
- ఇది నేడు సాధించుకున్న తెలంగాణ పల్లెల్లో పరిస్థితి...
- అధికారం ఎవరికి ఉంటే వారిదే అన్నింట పెత్తనం..
- స్థానిక ఎన్నికల్లో ఎవరికి ఓటేద్దాం ఆలోచించి ఫిబ్రవరి 11న జరిగే ఎన్నికల్లో సరైన నిర్ణయం తీసుకోండి.

జయభేరి, హైదరాబాద్ :

తెలంగాణ రాష్ట్రంలో తెలంగాణ రాష్ట్రంలో ఆయా నియోజకవర్గాలలో "పిఎల హడావుడి" అంతా ఇంతా కాదు. రెవిన్యూ వ్యవస్థ నుంచి పోలీస్ స్టేషన్ వ్యవస్థ దాక అంత పీఏలదే హడావుడి. ఫలానా ఎమ్మెల్యే పి ఏ వచ్చాడు అంటే సాక్షాత్ ఎమ్మెల్యే వచ్చినట్టే..! పోలీస్ స్టేషన్లో ఎమ్మెల్యే మనిషి అయితే పిఏలు పోలీస్ స్టేషన్ కు వచ్చి సిఐ తో మాట్లాడి కేసును నీరు గార్చే పని తమ చేతుల్లోకి తీసుకుంటారు. ఇంకేముంది అన్యాయం కాస్త న్యాయంగా మారిపోతుంది. న్యాయానికి కన్నీళ్లే తప్ప న్యాయం జరగదు. తెలంగాణ నియోజకవర్గాల్లో అన్ని ప్రాంతాల్లో పోలీసు వ్యవస్థ రెవెన్యూ వ్యవస్థ పూర్తిగా అధికార పార్టీ ఎమ్మెల్యేల చేతుల్లోకి పోయిందని చెప్పడానికి జయభేరి చేసిన సర్వేలో అనేక విషయాలు బయటపడ్డాయి. నిజానికి ప్రజా పాలనలో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వచ్చిన దగ్గరనుంచి ప్రజలకు" ఉచిత పథకాలు" అందించాం అని చెబుతుందే కానీ ప్రజా పాలనలో ప్రజా రక్షణ కోసం ప్రజా న్యాయం కోసం ఆయా వ్యవస్థలు ఎలా పనిచేస్తున్నాయి? అనేది ప్రభుత్వం అసలు పట్టించుకోవడం లేదు. అది ప్రజలకు అవసరం లేదు. ఎందుకంటే నియోజకవర్గాల్లో ఎమ్మెల్యే రారాజు. ఇక ఆయన గారి పీఏల హడావుడి అంతా ఇంతా కాదు. పోలీసు వ్యవస్థ పూర్తిగా పీఏ ల చేతుల్లో ఉంది అని చెప్పడానికి అనేక ఉదాహరణలు ఉన్నాయి. భార్యాభర్తల పంచాయతీ అయినా సరే... భూ పంచాయతీ అయినా సరే..! పోలీస్ స్టేషన్ కు వచ్చింది అంటే కచ్చితంగా ఎమ్మెల్యే హస్తం ఉంది అనే అనుమానాలు నిజం అవుతున్నాయి. ఎమ్మెల్యేకు పోలీస్ స్టేషన్ ఎమ్మార్వో ఆఫీస్ వీటితో వారికి ఏం పని? ప్రజా రక్షణ వ్యవస్థలో రోడ్లు మురుగునీరు మంచినీరు, ఇలాంటి ఎన్నో మౌలిక అంశాల మీద ఎమ్మెల్యే పనితీరును మెరుగుపరుచుకోవాలి. అంతేకానీ ఎమ్మెల్యే నియోజకవర్గాన్ని తానే డబ్బులు పెట్టి కొన్నట్టుగా పెత్తందారి వ్యవస్థను నడుపుతున్న తీరు తెలంగాణ అన్ని నియోజకవర్గాల్లో స్పష్టంగా కనిపిస్తోంది. ఆయా ఆఫీసుల్లో కూడా ముఖ్యమంత్రి ఫోటోతో పాటు ఆ ఎమ్మెల్యేల ఫోటోలు కూడా కొట్టొచ్చినట్టుగా కనిపిస్తాయి. రాజ్యాంగం రాసినట్టే బాబాసాహెబ్ అంబేద్కర్ మహాశయుని ఆశలకు నీళ్లు వదిలినట్టుగా ప్రజా పరిపాలనలో నాయకుల పాలన అధికారుల పనితీరు దొందు దొందే అన్నట్టుగా ఉంటున్నాయి.

వాస్తవానికి ఎమ్మెల్యే అంటే ప్రజల కోసం నేను పని చేస్తాను నేను ఒక సర్వెంట్ను అనే విధంగా ముందుకు వచ్చి తమకు ఉన్న ఆస్తులను బయటపెట్టి ప్రజా సేవకు కంకణం కట్టుకొని వస్తున్నాను అని ముందుకు వస్తారు. అలా వచ్చిన వ్యక్తి రౌడీషీటరా? మంచివాడ చెడ్డవాడా అని ఆలోచించే కనీస అవగాహన స్థానిక ప్రజలకు లేకపోవడం ప్రధాన కారణం. నిజానికి చెడ్డ వాళ్లకి ఎక్కువగా రాజకీయాల్లో భవిష్యత్తు ఉంటుంది అనే అపోహ ప్రజల్లో ఇంకా బలంగా నాటుకుపోయింది. ఎలాంటి సమస్య అయినా సరే మొట్టమొదలు ప్రజలు తమ పరిధిలో ఉన్న పోలీస్ స్టేషన్కు వెళ్తారు. అక్కడ న్యాయం జరుగుతుందని ఆశపడ్డ ఆ బాధితులు ఎమ్మెల్యే హస్తము లేకపోయినా ఆయన పిఏ గారి హస్తము ఉండడంతో చేసేదేం లేక ఆ ఎమ్మెల్యేకు కూడా చెడ్డపేరు వచ్చే అవకాశం మెండుగా కనిపిస్తోంది. స్థానిక ఎన్నికల్లో ఎమ్మెల్యేలు బిజీ బిజీగా సమయం గడుపుతున్న నేపథ్యంలో లోకల్ గా ఉన్న పోలీస్ స్టేషన్ పరిధిలో ఎమ్మార్వో పరిధిలో పీఏల హడావుడి నిత్యం కాసుల పంటగా కనిపిస్తోంది. ఎందుకంటే ఎన్నికల్లో ఎమ్మెల్యే గెలవడానికి ఎంత ఖర్చు పెట్టారో అంతకు రెండింతలు సంపాదించుకోవాలి కదా అన్న ఆలోచనలు ప్రజానాయకులు పరిపాలన చేస్తున్నారు.

తాజాగా ఓ భార్యాభర్తల పంచాయతీ విషయంలో సంబంధిత పోలీస్ స్టేషన్ కు వెళ్లి సమస్య పరిష్కారానికి అభ్యర్థించిన సదరు అన్యాయం జరిగిన బాధిత మహిళ పెట్టుకున్న పిటిషన్ను స్థానిక పోలీసులు మొదట ఒక తేదీ పెట్టి విచారణ పెద్ద మనుషుల మధ్యలో జరుపుకోండి అని మధ్యవర్తిత్వాన్ని ప్రదర్శించినప్పటికీ పెద్దమనుషుల ఒప్పందాన్ని కూడా



కడారి శ్రీనివాస్
జయభేరి సీనియర్ జర్నలిస్ట్,
98489 62799
కవి రచయిత, గాయకుడు,
తెలంగాణ ఉద్యమకారుడు,
గిడుగు రామ్మూర్తి అవార్డు గ్రహీత

లెక్కచేయకుండా వెళ్లిపోయిన సదరు మోసం చేసిన వ్యక్తి ఇల్లీగల్ గా విడాకులు ఇవ్వకుండా వేరే అమ్మాయిని పెళ్లి చేసుకొని దర్జాగా కాపురం చేస్తూ మరో మహిళకు అన్యాయం చేసిన అతన్ని మాత్రం పోలీసులు వెనకేసుకొస్తూ మీరు ఏం చేస్తారు ఎంతో కొంత డబ్బులు మీకు ఇస్తారు మీరు విరాకుల కాగితం రాసి ఇవ్వండి అన్నట్టు చెప్పే మాటలు చూస్తే నిజంగా పోలీసు వ్యవస్థ సిగ్గుతో తలదించుకోవాల్సిన అవసరం ఏర్పడుతోంది. వాస్తవ అవాస్తవాలు పరీక్షించి వారు కోర్టుకు సమర్పించాల్సిన కనీస బాధ్యతను కూడా పోలీసులు మరిచిపోతున్నారు. ఎందుకంటే ఎమ్మెల్యే గారు బిజీగా ఉన్నారు ఆయన పిఏ గారు వచ్చి సీఐ తో మాట్లాడుతారు ఇంకేముంది అంతటితో ఆ కేసు కొండెక్కాల్సిందే... ఎందుకంటే ఆ ఎమ్మెల్యే అంత పవర్ఫుల్... ఇక పి ఏ గారికి ఎంత పవర్ ఉండాలి!? ఇది నేటి ప్రజా పాలనలో ప్రజల దీన పరిస్థితి. అన్యాయం జరిగి బతుకు ఆగం అయిపోయిందని ఒక మహిళ అభ్యర్థన పెట్టుకుంటే కనీస న్యాయ సహాయం చేయని పోలీస్ స్టేషన్లో ఒకవైపు ఉంటుంటే ఇంకోవైపు ప్రజలకు మేము సేవ చేస్తాం అంటూ ప్రజల్లోకి వెళ్లి ప్రచారం చేసే నేతలను ప్రజలు ఎలా నమ్మాలి! ఇప్పటికైనా స్థానిక ఎన్నికల్లో ప్రజలు ఒకింత ఆలోచనతో తమ ఓటు హక్కును వినియోగించుకోవలసిన అవసరం ఎంతైనా కనిపిస్తోంది.

అసలే స్థానిక ఎలక్షన్లో అధికార పార్టీ ఎలాగైనా తమ ఉనికిని చాటుకోవాలని ప్రయత్నిస్తున్నప్పటికీ జరుగుతున్న పరిస్థితులు ప్రజలు ఒక్కసారి ఆలోచించాలి. ఎమ్మెల్యేలు అంటే ప్రజా సేవకులు ప్రజల కోసం 24 గంటలు పని చేయాల్సిన అవసరం వారికి ఉంది. ఇక పోలీస్ స్టేషన్ ఎమ్మార్వో ఆఫీసు ప్రజలు వెళ్తే కూర్చొని వారి సమస్యను పరిష్కరించాల్సిన బాధ్యత వారిది. కానీ దీనికి భిన్నంగా పోలీసు వ్యవస్థ రెవెన్యూ వ్యవస్థ పూర్తిగా ఎమ్మెల్యే కనుసనల్లో నడవడం వారి పీఏ ల హడావుడితో న్యాయం అన్యాయం అయిపోవడం అన్యాయం న్యాయంగా మారడం నిత్య సూత్రంగా మారుతుంది... ఇదేనా ప్రజాస్వామ్యం !?ఇదే నా ప్రజా పాలన..!? కర్ర ఉన్నోడిదే బర్రె అన్నట్టుగా అధికారం ఉన్నోడిదే అన్ని హక్కులు ప్రజలు రాసి ఇచ్చినట్టుగా భ్రమ పడిపోయి అధికారాన్ని వెలగబెడుతున్న అధికార పార్టీ ఎమ్మెల్యేల పనితీరు ఒకలా ఉంటే వారి పిల్లల పనితీరు మరొకరు ప్రజల్ని నిత్యం హింసకు గురి చేసే విధంగా తెలంగాణ నియోజకవర్గాల్లో స్పష్టంగా కనిపిస్తోంది. ఇప్పటికైనా తెలంగాణ ప్రజలు ఆలోచించి స్థానిక ఎన్నికల్లో ఓటు హక్కును వినియోగించుకోవాలి. ఫిబ్రవరి 11వ తారీఖున జరగబోయే ఎన్నికల్లో ప్రజలు ఆలోచించి ఓటు వేసి పార్టీలకు అతీతంగా వ్యక్తుల నేర చరిత్రను పసిగట్టి ఎవరు ఎలాంటి వారు తెలుసుకొని మంచి వారికి ప్రజలకు అందుబాటులో ఉన్నవారికి అధికారాన్ని కట్టబెట్టాలి. అలా చేయకపోతే పోలీస్ స్టేషన్ రెవెన్యూ వ్యవస్థ ప్రతి వ్యవస్థ ఆ ఎమ్మెల్యే చేతుల్లో మారిపోయి ప్రతిదీ డబ్బులు పెట్టి ఎమ్మెల్యే కాళ్లు మొక్కి , పి ఏల దయ దాక్షిణ్యాలతో ప్రజలు జీవనం కొనసాగించాల్సిందే... ఒక మాటలో చెప్పాలంటే యమధర్మరాజుల ఎమ్మెల్యేలు, బటుల్లా పిఏలు..!? ఇది నేటి తెలంగాణ నియోజకవర్గాల్లో ప్రజా పాలన తీరు ప్రజల కోసం ఏర్పడిన వ్యవస్థల పనితీరు...

**ఈ విషయంపై మీకు ఎలాంటి అభిప్రాయం ఉన్న.. నిస్సందేహంగా నిర్లజ్జగా నిసిగ్గుగా కామెంట్ చేయండి..**

# రూ. 4,34,50,000

# అభివృద్ధి పనులకు శంకుస్థాపన



- ఎమ్మెల్యే బండారి.. కార్పోరేటర్ బన్నాల
- చిల్కానగర్ డివిజన్ కి నిధుల వరద.. ఇచ్చిన మాట నిలబెట్టుకున్న కార్పొరేటర్ బన్నాల

జయభేరి, ఉప్పల్ :

చిల్కానగర్ డివిజన్లోని పలు కాలనీలలో, బస్తీల్లో సీసీ రోడ్ల కొరకు, నూతన స్టార్మ్ వాటర్ డ్రైన్ ట్రంక్ లైన్ ఏర్పాటుకు ముఖ్య అతిథులుగా చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యురాలు బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ తో కలిసి ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి శంకుస్థాపన చేశారు. అదేవిధంగా చిల్కానగర్ హనుమాన్ టెంపుల్ నుండి మరల మైసమ్మ టెంపుల్ మీదుగా నాగదేవత ఆలయం నుండి చిల్కానగర్ పెద్ద మస్జిద్ వరకు సిసి రోడ్ల నిర్మాణం కొరకు 54 లక్షల రూపాయల వ్యయంతో నిర్మిస్తున్న పనులకు శంకుస్థాపన చేయడం జరిగింది. అదేవిధంగా చిల్కానగర్ లోనీ 1. రాఘవేందర్ నగర్ కాలనీలో సిసి రోడ్డు స్ట్రామ్ బార్డర్ డ్రైన్, 2. రాఘవేంద్ర నగర్ కాలనీలో కమ్యూనిటీ హాల్, 3. కళ్యాణపురి కాలనీలో సిసి రోడ్డు, 4. ఈస్ట్ కళ్యాణపురి పార్కులో జిమ్ ఎక్విప్మెంట్, ప్లే ఎక్విప్మెంట్ ప్రారంభోత్సవం, 5. ఈస్ట్ కళ్యాణపురి కమ్యూనిటీ హాల్ మొదటి అంతస్తు ప్రారంభోత్సవం, 6. బ్యాంక్ కాలనీ సిసి రోడ్డు, స్టార్మ్ వాటర్ డ్రైన్ పైప్ లైన్, 7. బీరప్ప గడ్డ లక్ష్మీనరసింహస్వామి టెంపుల్ నుండి ప్రశాంత్ నగర్ వాటర్ ట్యాంక్ వరకు సిసి రోడ్డు, 8. జాహిద్ నగర్ పిస్తా హౌస్ నుండి విజ్ఞాన్ స్కూల్ వరకు సిసి రోడ్డు, 9. కళ్యాణపురి ఇందిరానగర్ లో సిసి రోడ్డు, 10. శ్రీనగర్ కాలనీలోని కమ్యూనిటీ హాల్, 11. శ్రీనగర్ కాలనీలోని స్ట్రామ్ బోర్డర్ డ్రీం పైప్ లైన్ శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయడం జరిగింది. అనంతరం ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. చిల్కానగర్ డివిజన్లో గత ఐదు సంవత్సరాలలో 119.34 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేయడం జరిగిందని నియోజకవర్గం లోనే అత్యధికంగా చిలికానగర్ డివిజన్ కి నిధులు తేవడం జరిగిందని కార్పొరేటర్ గీతా ప్రవీణ్ అనునిత్యం ప్రజలతో మమేకమై డివిజన్లో సమస్యలను ఒక ప్రణాళిక బద్ధంగా చేసుకుంటూ ముందుకు సాగినారని అభినందించారు. అనంతరం కార్పొరేటర్ గీతా ప్రవీణ్ మాట్లాడుతూ.. డివిజన్లోని అభివృద్ధికి పెద్ద ఎత్తున నిధుల సేకరణలో సహకరించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డికి, మేయర్ గద్వాల్ విజయలక్ష్మికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు చిల్కానగర్ డివిజన్ లోని మూడు ప్రాంతాలకు సమన్యాయం చేసుకుంటూ ముందుకు సాగుతున్నామని, ఆటో చిలికానగర్ బస్తీలలో ఇటు బీరప్ప గడ్డ బస్తీలలో మరియు కాలనీలలో అన్ని ప్రాంతాలకు సమానంగా నిధులు వెచ్చించి సమన్యాయం చేస్తూ ముందుకు సాగుతున్నామని అన్నారు. డివిజన్లోని ప్రజలకు ఎలక్షన్ సమయంలో ఇచ్చిన ప్రతి ఒక్క హామీని నెరవేర్చుకుంటూ ముందుకు సాగుతున్నామని అన్నారు. డివిజన్లో సుమారు 119 కోట్ల 34 లక్షల రూపాయలతో 90% పనులు పూర్తయ్యాయని మిగతా పది శాతం పనులు కూడా వెంటనే పూర్తి చేస్తామని అన్నారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ చిల్కానగర్ డివిజన్ కుటుంబ సభ్యులందరూ, వివిధ కాలనీల బస్తీల అధ్యక్ష కార్యదర్శులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# సాంఘీక న్యాయం.. సంస్కరణల కోసం డా. అంబేద్కర్



- అంబేద్కర్ చదువు విషయంలో రమాబాయి దే కీలక పాత్ర
- లోతుకుంటలో జరిగిన జ్ఞానమాల సభలో ఉద్విగ్న భరితంగా ప్రసంగించిన ముఖ్య అతిథులు

**జయభేరి, అల్వాల్ :**

2026,ఫిబ్రవరి 8న డా.బి.ఆర్.అంబేద్కర్ స్టేట్యూ, లోతుకుంట 'ఎజ్' రోడ్, అల్వాల్ వద్ద 153వ వారపు జ్ఞాన మాలా మహోత్సవాన్ని ఘనంగా చేసుకున్నారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి గౌరవ అతిథులుగా కె.బాలకృష్ణ, అధ్యక్షులు, అల్ ఇండియా షెడ్యూల్డ్ కాస్ట్స్ రైట్స్ ప్రొటెక్షన్ సొసైటీ, హైకోర్టు న్యాయవాది యం.బాలరాజు. బాలకృష్ణ సమావేశాన్ని ఉద్దేశించి ప్రసంగిస్తూ, డా.బి.ఆర్. అంబేద్కర్ భార్య మాతా రామాబాయి అంబేద్కర్ 1898 ఫిబ్రవరి 7న జన్మించారని, ఆమె మహారాష్ట్రలోని వనంద్ లో పేద దళిత కుటుంబంలో జన్మించారని, ఆమె తండ్రి భికు ధోత్రే మార్కెట్లో చేపల బుట్టలు మోస్తూ జీవనం సాగించేవారని, తల్లి మరణానంతరం రామాబాయి, ఆమె సోదరులను మేనములు చూసుకున్నారని, 9 సంవత్సరాల వయస్సులో రామాబాయి 15 ఏళ్ల భీంరావ్ అంబేద్కర్‌ను బైకుల్లా, ముంబైలో సాధారణ విధిగా జరిగే ఒక వేడుకలో వివాహమాడినట్లు తెలిపారు.

డా.అంబేద్కర్ విద్యా వృత్తిలో రామాబాయి కీలక పాత్ర పోషించారు. డా.అంబేద్కర్ ఉన్నత విద్యకై విదేశాలకు వెళ్ళినప్పుడు రామాబాయి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటూ కూడా గడువు బట్టి ఇంటి బాధ్యతలు నిర్వహించారు. భర్త విద్యకై తన ఆభరణాలు తాకట్టు పెట్టినట్లు తెలిపారు. ఆమె తన భర్త అంబేద్కర్ కలలను సాకారం చేయడంలో ఆమె అండగా నిలిచారు. రామాబాయి ప్రజా జీవితంలో నేరుగా పాల్గొనకపోయినప్పటికి, సాంఘీక న్యాయం, సంస్కరణల కోసం డా.అంబేద్కర్ ప్రయత్నాలకు మద్దతు తెలిపారు. డా.అంబేద్కర్ అనుచరులు నిర్వహించిన అంతర్ కుల టీ పార్టీకై ఆమె హాజరు కావడం, ఆమె సామాజిక నిబంధనలను సవాలు చేయడానికి సిద్ధంగా ఉన్నట్లు చాటిచెప్పారు. ఒక దళిత మహిళగా రామాబాయి అవమానం, సాంఘీక బహిష్కరణ ఎదుర్కొన్నారు. పాండరీపురంలోని ఆలయాన్ని దర్శించాలని కోరగా కులం కారణంగా ఆమెకు ఆలయ ప్రవేశం నిరాకరింపబడింది. ఈ అనుభవం డా.అంబేద్కర్ హిందూ మతాన్ని విడిచి బౌద్ధ మతంలో చేరడానికి ప్రభావితం చేసింది. రామాబాయి త్యాగం, ధైర్యం, నిశ్చయం ఇవాళ కూడా ప్రజలకు స్ఫూర్తిని ఇస్తాయి. డా.అంబేద్కర్ జీవితం, కృషిలో ఆమె అందించిన సేవలకు సాటిరాదు, ఆమె వారసత్వం సాంఘీక న్యాయం, సమానత్వాల ప్రాముఖ్యతకు ప్రతీకంగా నిలిచి పోతుంది. హైకోర్టు న్యాయవాది యం.బాలరాజు మాట్లాడుతూ, దేశ రాజ్యాంగంలోని ప్రాథమిక హక్కులు, రాజ్య విధాన పాలనా నిర్దేశక సూత్రాలను రూపొందించడంలో డా.బి.ఆర్.అంబేద్కర్ కీలక పాత్ర పోషించారని, రాజ్యాంగం అన్ని పౌరులకు, ముఖ్యంగా అణగారిన వర్గాలకు సమాన హక్కులు, సాధికారత కల్పించడంలో తోడ్పడిందని తెలిపారు. అణగారిన వర్గాల అభివృద్ధికి పాటుపడాలని డా.బి.ఆర్.అంబేద్కర్, మాతా రామాబాయి అంబేద్కర్ జీవితాల నుండి పాఠాలు నేర్చుకోవాలని ఇరువురూ యువతకు కబుర్లాడారు. ఈ కార్యక్రమం విజయవంతం చేసిన సి.ఎల్.యాదగిరి, రమేష్ కమల, పూరం కన్నయ్య, చార్లిన్ రాజ్, కె.యన్.లక్ష్మణ్, శివశంకర్, కె.జి.రవి, కె.యం.సురేష్, సి.సురేష్, కాశీనాథ్ గైక్వాడ్, డా.నవీన్ కుమార్, యస్.ప్రేమ్ దాస్, డా.మురళి, కె.ఆర్.శివలింగం, వికాస్, వరుణ్ తేజ్, రవంత్, హిమశ్రీతో పాటు అందరు పాల్గొన్న వారికి డా.బి.ఆర్.అంబేద్కర్ మిషన్ ఎక్సిక్యూటివ్ కమిటీ, లోతుకుంట వారు హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

## యాదగిరిగుట్ట మున్సిపల్ నాలుగో వార్డు



- కాంగ్రెస్ కౌన్సిలర్ అభ్యర్థి కాటబత్తిని స్వప్న-
- ఆంజనేయులును అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య
- వార్డు గుండా ఆర్టీసీ బస్సు రాకపోకల పునరుద్ధరణ
- స్థలాలు లేని 20 మంది నిరు పేదలకు ఇందిరమ్మ ఇళ్లు

**జయభేరి, యాదగిరిగుట్ట :**

యాదగిరిగుట్ట మున్సిపాలిటీ నాలుగో వార్డులో కాంగ్రెస్ కౌన్సిలర్ అభ్యర్థి కాటబత్తిని స్వప్న ఆంజనేయులు చేతి గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని..ఈ వార్డు గుండా గతంలో మాదిరిగా ఆర్టీసీ బస్సు రాకపోకల పునరుద్ధరణతో పాటు.. నాలుగు వార్డులో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు, సంక్షేమ పథకాలు ఉధృతంగా అందిస్తామని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య నాలుగు వార్డు ప్రజలకు హామీ ఇచ్చారు. ఆదివారం నాలుగు వార్డులో స్వప్నఆంజనేయులును గెలిపించాల్సిందిగా కోరుతూ ఆయన ఎన్నికల ప్రచారం చేపట్టారు. నాలుగు వార్డు కాంగ్రెస్‌కు అత్యధిక మెజారిటీ ఇచ్చే వార్డు అని అన్నారు. శ్రీ లక్ష్మీనరసింహా స్వామి, పోచమ్మ తల్లి ఆశీస్సులతో యాదగిరిగుట్ట మున్సిపాలిటీలోని 12 వార్డులను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంటుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.



**స్థలాలు లేని నిరు పేదలకు ఇందిరమ్మ ఇండ్లు**

నాలుగో వార్డు ఇప్పటికే ఇచ్చిన 20 ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశాలకు సిద్ధమవుతున్నాయని... తాను ఒక బిడ్డగా గృహప్రవేశానికి హాజరై మేకపోతు,పట్టు వస్త్రాలు కానుకగా ఇస్తానని బీర్ల అయిలయ్య అన్నారు. ఇదే వార్డులో సొంత స్థలాలు లేని 20 మంది నిరు పేదలకు ఇందిరమ్మ ఇండ్లు రెండు విడద మంజూరు చేస్తామని ప్రకటించారు.

**రూ.2 కోట్లతో సిసి రోడ్డు**

4వ వార్డు కాంగ్రెస్ కౌన్సిలర్ అభ్యర్థి కాటబత్తిని స్వప్న ఆంజనేయులుతో పాటు మొలుగు శ్రీరాములు, మొలుగు కిష్టయ్య,మొలుగు నరసింహ తదితర స్థానిక పెద్దల కోరిక మేరకు గాంధీ బొమ్మ నుండి యాదగిరిపల్లి వరకు పటిష్టవంతంగా సీసీ రోడ్డు వేశామని బీర్ల అయిలయ్య గుర్తు చేశారు.

**కదిలిన కాంగ్రెస్ దండు.. కాటబత్తిని స్వప్న**

ఆంజనేయులు చేతి గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాల్సిందిగా కోరుతూ, కాంగ్రెస్ శ్రేణులు భారీ ఎత్తున ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో చీర శ్రీశైలం ,సుడుగు జీవన్ రెడ్డి,సీసా మనోహర్,ఎరుకల హేమేందర్ గౌడ్, బందారపు బిక్షపతి గౌడ్, నువ్వుల రమేష్, మొలుగు శ్రీరాములు, గుజ్జ బలరాం, వంగపల్లి అరుణ్ కుమార్, పల్లపు బాలయ్య, గుండు నరసింహ గౌడ్ తోపాటు భారీ సంఖ్యలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## ఉచిత వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేస్తా..



- ప్రజల కష్ట,సుఖాలలో పాలుపంచుకుంటా..
- 8వవార్డు బీఆర్ఎస్ అభ్యర్థి పేరబోయిన సత్యనారాయణ యాదవ్

**జయభేరి, యాదగిరిగుట్ట, ఫిబ్రవరి 08 :**

ఎనిమిదవ వార్డును అభివృద్ధి చేయడంతో పాటు ప్రజల కష్టసుఖాలలో తన సొంత డబ్బులతో ఆదుకుంటానని ఆ వార్డు బీఆర్ఎస్ కౌన్సిలర్ అభ్యర్థి పేరబోయిన సత్యనారాయణ యాదవ్ తెలిపారు. ఎనిమిదవ వార్డు మున్సిపల్ ఎన్నికల మేనిఫెస్టోను ఆయన ప్రజల ముందు ఉంచారు. ఎనిమిదవ వార్డులోని మునిసిపాలిటీ భావి, కమ్యూనిటీ హాల్ వద్ద సొంత డబ్బులతో ఉచిత వాటర్ ఫిల్టర్ ఏర్పాటు చేస్తానని అన్నారు. అదే విధంగా గ్రంథాలయం వద్ద కూడా స్వంత డబ్బులతో ఉచిత వాటర్ ఫిల్టర్ ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు.

**పెళ్ళిళ్ళకు నగదు కానుక**

ప్రతి ఆడబిడ్డ పెళ్లికి..అదే విధంగా ప్రతి మగ పిల్లవాడి పెళ్లికి కూడా రూ.5,116 చొప్పున నగదు కానుకలు అందజేస్తానని పేరబోయిన సత్యనారాయణ యాదవ్ తన మేనిఫెస్టోలో 8వ వార్డు ప్రజలకు హామీ ఇచ్చారు. ఎనిమిదవ వార్డులో ఎవరు మరణించిన దహన సంస్కారాలకు ఐదు వేల రూపాయలు ఇవ్వడంతో పాటు ఉచిత వైకుంఠ రథం ఏర్పాటు చేస్తానన్నారు. అదేవిధంగా ఎనిమిదవ వార్డు ప్రజల మంచినీటి అవసరాలకు ఉచిత వాటర్ ట్యాంకర్ సమకూరుస్తానని తెలిపారు. వార్డు అభివృద్ధి,ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పోటీ చేస్తున్న తన కారు గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదించాల్సిందిగా పేరబోయిన సత్యనారాయణ యాదవ్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## కాంగ్రెస్ పార్టీని నమ్మితే ప్రజలను మోసం చేసింది

- బిఆర్ ఎస్ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి - ఎమ్మెల్యే మల్లారెడ్డి

**జయభేరి, శామీర్ పేట్, ఫిబ్రవరి 8 :**

కాంగ్రెస్ ను నమ్మితే నట్టేట మునిగినట్లే అని, ఆ పార్టీ తో ప్రజలకు ఒరిగింది ఏమి లేదని మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి అన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా లాల్ గాడిమలక్ పేట గ్రామంలో పర్యటించిన ఎమ్మెల్యే బిఆర్ ఎస్ పార్టీ అభ్యర్థుల తరపున ప్రచారం నిర్వహించారు. అనంతరం రోడ్ షో నిర్వహించి, కార్నర్ మీటింగ్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మల్లారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాక ముందు ఒక మాట తీరా అధికారంలోకి వచ్చాక ఒకమాట మార్చి ప్రజలను మోసం చేసిందని ఆరోపించారు. మరోసారి ఆ పార్టీకి అధికారం ఇస్తే అధోగతే అని ఆరోపించారు. గత 10 ఏళ్ల బిఆర్ ఎస్ పాలనలో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించి దేశంలోనే నంబర్ వన్ గా తీర్చిదిద్ది శభాష్ అనిపించుకుందని వెల్లడించారు. ఈ సారి మున్సిపల్ ఎన్నికల్లో బిఆర్ ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో పార్లమెంటు బిఆర్ ఎస్ పార్టీ ఇంచార్జ్ లక్ష్మారెడ్డి, కౌన్సిలర్ అభ్యర్థులు, మాజీ జడ్పీటీసీ అనిత లాలయ్య, మాజీ సర్పంచ్ చీదు శ్రీనివాస్ రెడ్డి బిఆర్ ఎస్ పార్టీ నాయకులు వంగ వెంకట్ రెడ్డి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## సాగర్ ఎడమ కాలువలో పడిపోయిన కారు

- దంపతులు గల్లంతు

**జయభేరి, నల్గొండ :**

నల్గొండ జిల్లాలో నిడమానూరు (మం) ముకుందాపురం వద్ద ప్రమాదం జరిగింది, వేగంగా వచ్చిన కారు అదుపుతప్పి సాగర్ ఎడమ కాల్వలో పడిపోయింది. ఘటన సమయంలో కారులో ముగ్గురు వ్యక్తులు ఉన్నట్లు సమాచారం. డ్రైవర్ ప్రాణాలతో బయటపడ్డాడు. దంపతులు కాలువలో గల్లంతయ్యారు. మృతులు త్రిపురారం మండలం కంపాసాగర్ కి చెందిన తల్లం పుల్లయ్య, పద్మగా గుర్తించారు. గల్లంతైన వారి ఆచూకీ కోసం పోలీసులు గాలిస్తున్నారు.



## పలుగుల మైసమ్మ దేవాలయ నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

**జయభేరి, తుర్కపల్లి, ఫిబ్రవరి 09 :**

తుర్కపల్లి మండలం వాసాలమర్రి గ్రామ పరిధిలోని పలుగుల మైసమ్మ దేవాలయ ప్రాంగణంలో నూతన సంవత్సర క్యాలెండర్ను దేవస్థాన చైర్మన్ కొక్కొండ సత్తయ్య గౌడ్ ఆవిష్కరించారు .ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ ఇటుక పల్లి భాస్కర్, కోశాధికారి నాగపురి రమేష్ ముఖ్య అతిథి సర్పంచ్ దొమ్మాట అనురాధ బాబు, ఉప సర్పంచ్ జేరిపోతుల బాల నర్సయ్య ,వార్డు సభ్యులు కమిటీ సభ్యులు తోడేటి జహంగీర్, పలుగుల లింగయ్య, మాజీ సర్పంచ్ బాల్రాజ్, ఆలయ పూజారి, గ్రామస్తులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి బియ్యం అందజేత



**జయభేరి, తుర్కపల్లి, ఫిబ్రవరి 09 :**

తుర్కపల్లి మండలం గంధమల్ల గ్రామానికి చెందిన బొత్త వెంకటేష్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సర్పంచ్ బొత్త రాములు ఆధ్వర్యంలో గ్రామానికి చెందిన బుద్ధి ఐలమ్మ మరణించడంతో వారి కుటుంబానికి 50 కిలోల బియ్యాన్ని వారి కుటుంబ సభ్యులు మనుమళ్లకు కు అందజేశారు. ఈ కార్యక్రమంలో గంధమల కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు జింకల ఎల్లేష్ యాదవ్, గ్రామ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కుక్కుట్ల ఇస్తారి, ఆలేటి శ్రీశైలం, శాప కనకయ్య పాల్గొన్నారు.

## గ్రామ మహిళా సమైక్య భవన నిర్మాణానికి భూమి పూజ



**జయభేరి, తుర్కపల్లి, ఫిబ్రవరి 08 :**

తుర్కపల్లి మండలం దత్తాయిపల్లి గ్రామంలో ఆదివారం గ్రామ మహిళా సమైక్య భవన నిర్మాణానికి సర్పంచ్ జేరిపోతుల కరుణాకర్ భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో మహిళలు ప్రతినెల సమావేశం నిర్వహించుకోవడానికి గ్రామ మహిళా సమైక్య భవనం ఎంతో ఉపయోగపడుతుందని ఉద్దేశంతో భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసినట్లు తెలిపారు. మహిళా సంఘాల సభ్యులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గ్రామ ఉపసర్పంచి, వార్డు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## పైడిమాంబ పండగక్కి జిల్లా స్థాయి క్రికెట్ పోటీలు ప్రారంభం

- పోటీలను ప్రారంభించిన గ్రామ పెద్దలు



**జయభేరి, పరవాడ:**

మండల కేంద్రం అయ్యిన పరవాడలో ఫిబ్రవరి 24 పైడిమాంబ అమ్మవారి పండగ సందర్భంగా జిల్లా స్థాయిలో నిర్వహిస్తున్న క్రికెట్ పోటీలను ఆదివారం గ్రామ పెద్దలు చేతులు మీదగా డ్రా తీసి ప్రారంభం చేసారు.ఈ పోటీలకు జిల్లా నుంచి సుమారు 30 జట్లు వరకు పేర్లు నోమోదు చేసుకొన్నట్టు నిర్వాహకులు తెలియజేసారు.ఈ కార్యక్రమంలో పరవాడ గ్రామ పెద్దలు వైస్సార్సీపీ రాష్ట్ర కార్యదర్శి పైల శ్రీనివాసరావు,మాజీ సర్పంచ్ చుక్క రాము నాయుడు,సర్పంచ్ ఎస్ ఏ నాయుడు,టీడీపీ నాయుకులు పైల రామచంద్రరావు,పైలా బుజ్జి,పయిల కృష్ణ,బిజెపి నాయుకులు గండి నోమో బాబు,జనసేన నాయుకులు రెడ్డి శ్రీనివాస్ రావు,వార్డు మెంబెర్ పోతల అప్పలనాయుడు, పయిల రాధాకృష్ణ, టీడీపీ నాయుకులు గండి మహేష్,పిళ్ళా జగదీష్,పోటీల నిర్వాహకులు వర్రీ చంద్రశేఖర్,బత్తి లోకేష్,శిరపురపు కుమార్ రాజా తదితరులు పాల్గొన్నారు.

## ఫిజియోథెరపీ డాక్టర్ ఆత్మహత్య

**జయభేరి, కుత్బుల్లాపూర్ :**

సూరారం పోలీస్ స్టేషన్ పరిధిలో ఫిజియోథెరపీ డాక్టర్ ఆత్మహత్య చేసుకుంది. సాయిబాబా నగర్ లో నివాసముండే బత్తిని అనిత 29,(ఇంకా వివాహం కాలేదు) ఇంట్లో ఎవరు లేని సమయంలో ఫ్యాన్ కు ఉరి వేసుకుని సూసైడ్ చేసుకుంది. మృతురాలు ఎల్బీ నగర్ ప్రైన్ ఆసుపత్రిలో ఫిజియోథెరఫిస్ట్ గా పని చేస్తుంది. ప్రేమ వ్యవహారమే ఆత్మహత్య కు కారణమని తెలుస్తుంది. సురారం పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు. ఘటన సమయంలో చికిత్స పొందుతున్న తల్లి దగ్గర హాస్పటల్ లో తండ్రి రాజమల్లు వున్నాడు. ..

# స్మార్ట్ సిటీగా తీర్చిదిద్దగలిగేది బీజేపీనే..

- పరకాల మున్సిపాలిటీ లో బీజేపి ని గెలిపించండి.. ఈటెల రాజేందర్

జయభేరి, పరకాల, ఫిబ్రవరి 08:



పరకాల స్మార్ట్ సిటీగా మార్చేది ఒక బిజెపి పార్టీతోనే సాధ్యమైతుందని మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ పేర్కొన్నారు. ఆదివారం పరకాల ఎమ్మెల్యే పగడాల కాళీ ప్రసాద్ ఆధ్వర్యంలో పట్టణ అధ్యక్షుడు గాజుల నిరంజన్ అధ్యక్షతన బీజేపీ కార్నర్ సమావేశం నిర్వహించగా ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా హనుమకొండ జిల్లా ఇంచార్జ్ మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్, హన్మకొండ జిల్లా అధ్యక్షుడు కొలను సంతోష్ రెడ్డి, పరకాల ఎన్నికల ఇంచార్జ్ ,వరంగల్ తూర్పు కాంటెస్టెడ్ ఎమ్మెల్యే ఎర్ర బెల్లి ప్రదీప్ రావు, పరకాల మున్సిపల్ ఎన్నికల కన్వీనర్ డాక్టర్ సిరంగి సంతోష్ కుమార్ పాల్గొన్నారు. పరకాల మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఆదివారం బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ పరకాల పట్టణంలో పర్యటించారు. ఆయన రాకతో బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొనగా పట్టణమంతా కాషాయ జెండాలతో కిటకిటలాడింది. ఎల్ఐసీ కార్యాలయం నుంచి అంబేద్కర్ కూడలి మీదుగా బస్టాండ్ కూడలి వరకు ఈటల రాజేందర్ భారీ ర్యాలీగా తరలివచ్చారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు బాణసంచా పేల్చి ఘన స్వాగతం పలికారు. బస్టాండ్ కూడలి వద్ద ఏర్పాటు చేసిన సభలో ఈటల రాజేందర్ మాట్లాడుతూ.. "పరకాలను నిజంగా స్మార్ట్ సిటీగా మార్చాలంటే అది ఒక్క బీజేపీతోనే సాధ్యం" అని స్పష్టం చేశారు. మున్సిపల్ ఎన్నికల్లో పరకాల ప్రజలు 22 వార్డుల్లో బీజేపీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. టీఆర్ఎస్ గతాన్ని, కాంగ్రెస్ వర్తమాన వైఫల్యాలను ప్రజల ముందు ఎండగట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ప్రకటించిన రూ.2500 ఆర్థిక సహాయం ఇప్పటికీ అందలేదని, మహిళలకు సుమారు రూ.65 వేల బకాయి ఉందని విమర్శించారు. భర్త మృతి చెందిన మహిళలకు, వికలాంగులకు పెన్షన్లు ఇవ్వడం లేదని, రైతు భరోసా కూడా సక్రమంగా రైతులకు చేరడం లేదని ఆరోపించారు. "కాంగ్రెస్ ఎటు నడిచేది కాదని ప్రజలు ఇప్పటికే నిర్ణయించుకున్నారు. తోండపరుగు ఏనుగు దాకా అన్నట్లుగా ఎన్నికల వరకు కాంగ్రెస్ పరిగెడుతుంది, ఎన్నికల సమయంలో మళ్లీ ప్రజల దగ్గరకు రావాల్సిందే" అని వ్యాఖ్యానించారు. నిరుద్యోగ భృతి విషయంలోనూ కేటీఆర్, రేవంత్ రెడ్డి ఇద్దరూ యువతను మోసం చేశారని, రూ.4000 నిరుద్యోగ భృతి ఇప్పటివరకు ఎవ్వరూ ఇవ్వలేదని ఈటల విమర్శించారు. కరోనా కష్టకాలంలో దేశవ్యాప్తంగా 80 కోట్ల మందికి ఐదు కిలోల బియ్యం అందించిన మహానాయకుడు ప్రధాని నరేంద్ర మోదీ అని ప్రశంసించారు. మోదీకి పిల్లలు లేరని, దేశ ప్రజలే ఆయన కుటుంబమని పేర్కొన్నారు. గతంలో మున్సిపల్ కార్మికులకు జీతాలు కూడా ఇవ్వలేని పరిస్థితి ఉందని గుర్తు చేశారు. 16వ ఫైనాన్స్ కమిషన్ నిధులతోనే గ్రామాలు, మున్సిపాలిటీలు అభివృద్ధి సాధ్యమవుతాయని, మార్పు కావాలంటే బీజేపీతోనే సాధ్యమని ఈటల రాజేందర్ పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మున్సిపల్ ఎన్నికల కన్వీనర్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ సిరంగి సంతోష్ కుమార్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గురు ప్రసాద్ హనుమకొండ ప్రధాన కార్యదర్శులు ఆర్పి జయంతి లాల్ దేవనూరి మేఘనాథ్ సంద్ర మధు పరకాల ప్రధాన కార్యదర్శి సంఘ పురుషోత్తం హనుమకొండ జిల్లా కోశాధికారి ఎర్ర రామన్న పరకాల మున్సిపాలిటీ అభ్యర్థులు ఎరుకల దివాకర్ కాసగాని రాజ్ కుమార్ శ్రీకాంత్ రెడ్డి కూతురు రాజు బిజెపి నాయకులు, కార్యకర్తలు ,బిజెపి అభిమానులు పాల్గొన్నారు.



## గంజాయి వాడకంపై ప్రజలకు పోలీస్ శాఖ అవగాహన కార్యక్రమం

జయభేరి, పరవాడ:

పరవాడ మండలం మంత్రి పాలెం జే.ఎన్.ఎన్.యు.ఆర్.ఎమ్ కాలనీలో పరవాడ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పరవాడ సీఐ ఆర్. మల్లికార్జున రావు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కాలనీ వాసులను సమావేశపరిచి, గంజాయి తదితర మత్తు పదార్థాల వినియోగం, నిల్వ, రవాణా మరియు అక్రమ విక్రయాలు పూర్తిగా చట్టవిరుద్ధమని స్పష్టం చేశారు. గంజాయి వాడకం లేదా సరఫరా విషయంలో చట్టాన్ని ఉల్లంఘించినట్లయితే సంబంధిత వ్యక్తులపై ఎలాంటి ఉపేక్ష లేకుండా కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. గంజాయి సరఫరా చేస్తున్న వ్యక్తులు లేదా అనుమానాస్పద వ్యక్తుల కదలికలపై సమాచారం ఉన్న వెంటనే పోలీసు శాఖకు తెలియపరచాలని ప్రజలను కోరారు. అలాగే కాలనీలో ఇళ్లను అద్దెకు ఎవరికీ పడితే వారికి ఇస్తున్నట్లు, అటువంటి అద్దెదారులు కొన్ని అక్రమ కార్యకలాపాలకు పాల్పడుతున్నట్లు పోలీసుల దృష్టికి వచ్చినట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో ఇల్లు అద్దెకు ఇచ్చే సమయంలో జాగ్రత్త వహించాలని, అద్దెకు తీసుకునే వారి వివరాలను ముందుగా పూర్తిగా తెలుసుకున్న తర్వాతే ఇల్లు ఇవ్వాలని సూచించారు. ఒకవేళ అద్దెదారులు ఏవైనా అక్రమ చర్యలకు పాల్పడితే, దానికి ఇంటి యజమానులు కూడా బాధ్యత వహించాల్సిన పరిస్థితి రావచ్చని అవగాహన కల్పించారు. గుర్తింపు లేని ఆన్లైన్ లోన్ యాప్‌లు, సంస్థల విషయంలో ప్రజలు అత్యంత జాగ్రత్తగా ఉండాలని పరవాడ సీఐ ఆర్. మల్లికార్జున రావు సూచించారు.

## మండలంలో వైస్సార్సీపీ అనుబంధ విభాగాల కమిటీల ఏర్పాటు

- ముఖ్య అతిథిగా పాల్గొన్న పెందుర్తి మాజీ ఎమ్మెల్యే అదీప్ రాజ్



జయభేరి, పరవాడ:

వైస్సార్సీపీ మండలంలో గ్రామ స్థాయిలో అనుబంధ కమిటీలు నిర్మాణ దిశగా అడుగులు వేస్తుంది.ఈ కార్యక్రమంలో భాగంగా ఆదివారం మండల పార్టీ,జిల్లా నాయుకులు సమక్షంలో పరవాడలో మాజీ సర్పంచ్ చుక్క రామునాయుడు,తానంలో మండల జడ్పీటీసీ పయిల సన్యాసిరాజు అధ్యక్షతన గ్రామ పార్టీ మరియు అనుబంధ విభాగాల నిర్మాణ సమీక్ష సమావేశాలను నిర్వహించారు.ఈ సమీక్షా సమావేశాలకి ముఖ్య అతిథిలుగా పెందుర్తి మాజీ ఎమ్మెల్యే మరియు నియోజకవర్గ సమన్వయకర్త అన్నంరెడ్డి అదీప్ రాజ్ , నియోజకవర్గ పరిశీలికులు దంతులూరి దిలీప్ కుమార్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోబోయే రోజుల్లో వైస్సార్సీపీ గ్రామ గ్రామాన సంస్థగతంగా బలోపేతం చెయ్యడానికి పార్టీలో కార్యకర్తలకి సమూచిత స్థానం కలిపిస్తూ పార్టీ నుంచి కమిటీలలో భాగం అయ్యిన సభ్యులకు ఇన్సూరెన్సతో భోరోసా కలిపిస్తూ ఈ అనుబంధ కమిటీలు ఏర్పాటు చెయ్యడానికి వైస్సార్సీపీ అధ్యక్షుడు,మాజీ సీఎం వైస్ జగన్మోహనరెడ్డి నిర్ణయం తీసుకొన్నారు అని తెలియజేసారు.వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ గెలుపుకు ఇప్పటి నుంచే ప్రణాళిక రచిస్తున్నట్టు దీనికి అందరి సహకారాలు ఉండాలని అని అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి పైల శ్రీనివాసరావు, పరవాడ మండల ఎంపీపీ పైల వెంకట పద్మ లక్ష్మి, పరవాడ జడ్పీటీసీ పైల సన్యాసిరాజు, పార్టీ సినియర్ నాయుకులు జిల్లా ప్రధాన కార్యదర్శి చుక్క రాము నాయుడు,పరవాడ మండల వైస్ ఎంపీపీలు బంధం నాగేశ్వరరావు, బూస అప్పలరాజు, మండల ప్రధాన కార్యదర్శి పైల రాధకృష్ణ,మండల కార్యదర్శి బత్తి అప్పారావు, వై.సి.పి నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.



## మీ నమ్మకం నా బలం.. మీ అభివృద్ధి నా లక్ష్యం...

- ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్



జయభేరి, దేవరకొండ :

ఈ నెల 11న జరిగే రాష్ట్ర మున్సిపాలిటీ ఎన్నికల్లో భాగంగా నేడు దేవరకొండ పట్టణంలోని 11వ వార్డులో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన S K నవీద్ అభ్యర్థి గెలుపును ఆకాంక్షిస్తూ, ఇంటింటికి ఎన్నికల ప్రచారం నిర్వహించి, మీ అమూల్యమైన ఓటు హస్తం గుర్తుపై వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్. ప్రతి క్షణం, ప్రతి నిమిషం మీ ప్రతినిధిగా — దేవరకొండ ప్రజలకు ఇచ్చిన ప్రతి వాగ్దానాన్ని నెరవేర్చడం నా ధర్మంగా భావిస్తూ, ఒక్క క్షణం కూడా వృథా చేయకుండా వడివడిగా ముందుకు సాగుతున్నాను. దేవరకొండ నియోజకవర్గ కీర్తి, ప్రతిష్ఠను రాష్ట్రవ్యాప్తంగా మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లాలనే సంకల్పంతో అహర్నిశలు కృషి చేస్తున్నాను. ఈ ప్రచారంలో ప్రజా ప్రతినిధులు, పట్టణ ముఖ్య నాయకులు, యువ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## కోతుల పట్టింపునకు గోగికర్ శ్రీను సహాయం

జయభేరి, తుర్కపల్లి, ఫిబ్రవరి 08 :

తుర్కపల్లి మండల కేంద్రంలో గతకొన్ని రోజులుగా ఆర్టీఐ కమిషనర్ బోరెడ్డి అయోధ్యరెడ్డి సహకారంతో కోతుల సమస్యను పరిష్కరించే క్రమంలో తనవంతు సహాయంగా గ్రామానికి చెందిన బిజెవైఎం వైస్ ప్రెసిడెంట్ , గోగికర్ శ్రీను అరటి పండ్లను అందచేసి కోతుల సమస్య పరిష్కారానికి కృషిచేశాడు. ప్రతి రోజు ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారని, కోతులు పట్టేవారికి ప్రతి ఒక్కరు సహకరించాలని, త్వరలో కోతుల సమస్య పరిష్కారం అవుతుంది ఆశాభావం వ్యక్తం చేశారు. గ్రామ పాలకవర్గానికి అరటిపండ్లు అందచేసి తన సహకారాన్ని అందచేసిన శ్రీను ను సర్పంచ్ సోమల వెంకటేశం, ఉపసర్పంచ్ పల్లె నరేష్ గౌడ్ లు అభినందించారు.

## సిపిఎం పార్టీ 13 వార్డు అభ్యర్థి జరీనా బేగం

- అత్యధిక మెజార్టీతో గెలిపించండి
- సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య



జయభేరి, షాద్ నగర్, ఫిబ్రవరి 08 :

షాద్ నగర్ మున్సిపాలిటీ ఎన్నికలలో పేద ప్రజలు ఆదరిస్తే అభివృద్ధి చేస్తామని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య అన్నారు ఆదివారం నాడు ఫరూక్నగర్ ప్రజలకు ఎన్నికల ప్రచారంలో భాగంగా వీధి, వీధి తిరుగుతూ ప్రజలను కలుస్తూ సమస్యలు తెలుసుకుంటూ ఆదరిస్తే అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా పగడాల యాదయ్య మాట్లాడుతూ, 13వ వార్డులో ఇప్పటికి పేద ప్రజలకు సొంత నివాస గృహాలు లేకపోవడం విచారకరమని ఆయన అన్నారు. చిన్న, చిన్న పూరి గుడిసెలలో నివసిస్తూ కనీస సౌకర్యాలు లేక ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని రెండు మూడు రోజులకు ఒకసారి నీళ్లు రావడం వల్ల ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన అన్నారు.

# కాంగ్రెస్‌తోనే అభివృద్ధి

- నారాయణపూర్ లో కాంగ్రెస్ అభ్యర్థి శ్రావణి మహేష్ కు ప్రజల ఆదరణ
- ఇంటింటి ప్రచారంలో దూసుకుపోతున్న శ్రావణి మహేష్

జయభేరి, మేడ్చల్ :



కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని మూడు చింతలపల్లి మున్సిపాలిటీ 2వ వార్డు నారాయణపూర్,పోతారం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రత్నాల శ్రావణి మహేష్ అన్నారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం నారాయణపూర్ గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన తనకు మద్దతుగా హస్తం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరుతూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రావణి మహేష్ మాట్లాడుతూ మూడు చింతలపల్లి మున్సిపాలిటీ నారాయణపూర్, పోతారం గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజల నుండి మంచి ఆదరణ లభిస్తోందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో అందిస్తున్న ప్రజాపాలన పై ఓటర్లు సంతృప్తితో ఉన్నారని మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు కారు పార్టీకి బుద్ధి చెప్పడం ఖాయం అన్నారు. నారాయణపూర్ గ్రామానికి గత పాలకులు, ప్రస్తుత మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి పని చేసిన అభివృద్ధి ఏమి లేదని విమర్శించారు. నారాయణపూర్ కాంగ్రెస్ పార్టీకి ప్రజల నుండి వస్తున్న ఆదరణ చూసి కొందరు ఓర్వలేక తప్పుడు ప్రచారాలకు దిగుతున్నారని అలాంటి వారికి ప్రజలు ఓటు తో బుద్ధి చెబుతారని శ్రావణి మహేష్ హెచ్చరించారు. అధికార పార్టీ సహకారంతో ప్రభుత్వ నిధులతో వార్డు అభివృద్ధికి కష్టపడతానని ప్రజలు ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా ఉన్న తనకు మద్దతుగా నిలిచి ఓటు వేయాలని కోరారు.

# ప్రజా ప్రభుత్వాన్ని గెలిపించండి

- షాద్ నగర్ ను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తాం
- షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి

జయభేరి, షాద్ నగర్, ఫిబ్రవరి 08:



ప్రజా పాలనలో ప్రజలందరికీ సంక్షేమ ఫలాలు. ప్రజా ప్రభుత్వాన్ని మున్సిపల్ ఎన్నికల్లో గెలిపించండి షాద్ నగర్ ను అన్ని నిజాలుగా అభివృద్ధి చేస్తామన్న ఎమ్మెల్యే శంకర్, మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం షాద్ నగర్ లోని 9, 23,24 వార్డుల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థుల గెలుపుకై విస్తృత ప్రచారంలో కాంగ్రెస్ నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించిన ఎమ్మెల్యే శంకర్ మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యేలు ఆప్యాయంగా ప్రజలను పలకరిస్తూ మాట్లాడుతూ... ప్రజా ప్రభుత్వంలో ఇంటింటికి అన్ని అభివృద్ధి ఫలాలు అందుతున్నాయని ప్రజలకు అవసరమైన అన్ని సమస్యలను ప్రజా ప్రభుత్వంలో పూర్తి స్వేచ్ఛపూరితమైన న్యాయం జరుగుతుందని కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులను మున్సిపల్ ఎన్నికల్లో గెలిపించి నగరాన్ని మరింత అభివృద్ధి వైపు తీసుకునే దిశగా ప్రజలు ఆలోచించి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు ఓటు వేయాలని అన్నారు. మంచి కోసం మార్పు కోసం కాంగ్రెస్ పార్టీ నిరంతరం పోరాడుతుందని ప్రజలు ప్రతిపక్షాలు చెప్పే అబద్ధాలని నమ్మకూడదని కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న మంచి పనులను చూసి కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి పిలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, తదితరు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్‌తోనే పరకాల అభివృద్ధి సాధ్యం

- మాజీ ఎమ్మెల్యే ధర్మారెడ్డి
- కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పాలంటే బిఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించండి

జయభేరి, పరకాల, ఫిబ్రవరి 08:




పరకాల మున్సిపాలిటీ ఎన్నికల నేపథ్యంలో పట్టణంలోని 15వ, 21వ, 22వ వార్డుల్లో బిఆర్ఎస్ అభ్యర్థుల గెలుపును కాంక్షిస్తూ మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి,మున్సిపాలిటీ ఎన్నికల కో ఆర్డినేటర్ కేతిరెడ్డి వాసుదేవ రెడ్డి ఇంటింటి ప్రచారాన్ని జోరుగా నిర్వహించారు. ఈ సందర్భంగా చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ.. పరకాల అభివృద్ధి బిఆర్ఎస్‌తోనే సాధ్యమని,కాంగ్రెస్ పార్టీ మోసపూరిత హామీలను ప్రజలు ఇప్పటికే గుర్తించారని, మున్సిపాలిటీలో అభివృద్ధిని అడ్డుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎన్నికల ద్వారా బుద్ధి చెప్పాల్సిన సమయం వచ్చిందని తీవ్ర స్థాయిలో విమర్శించారు. బిఆర్ఎస్ హయాంలో పరకాల పట్టణంలో జరిగిన అభివృద్ధి పనులను ప్రజలకు గుర్తు చేస్తూ, మళ్లీ అదే అభివృద్ధి కొనసాగాలంటే టిఆర్ఎస్ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎన్నికల చిత్రాలు...

# ప్రత్యక్ష రాజకీయ పోటీగా బంధుత్వాలు

**జయభేరి, హైదరాబాద్, ఫిబ్రవరి 8:**




తెలంగాణలో మున్సిపల్ ఎన్నికల్లో చాలా విచిత్రాలు చోటుచేసుకుంటున్నాయి. ఓటర్లను ఆశ్చర్యానికి గురిచేసే విధంగా జరుగుతున్న సంఘటనలు చాలా మున్సిపాలిటీల్లో కనిపిస్తున్నాయి. కుటుంబాలు, సంబంధాలు, వయస్సు, పేర్ల సారూప్యత... ఇలా ఎన్నో అంశాలు ఈ ఎన్నికలకు ప్రత్యేక రంగు పులుముతున్నాయి. రంగారెడ్డి జిల్లా శంకర్‌పల్లి మున్సిపాలిటీలో చోటు చేసుకున్న ఘటన ఇప్పుడు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. రెండో వార్డు నుంచి పోటీ చేస్తున్న కాంగ్రెస్, బీఆర్ఎస్ అభ్యర్థులిద్దరి పేర్లు మాత్రమే కాదు... ఇంటిపేర్లు కూడా ఒకటే — బీసోళ్ల సంధ్యారాణి. ఇద్దరి భర్తలు వరుసకు అన్నదమ్ములు కావడం ఇందులో మరింత ట్విస్ట్. దీంతో ఓటర్లు బ్యాలెట్ ముందు కాసేపు ఆలోచించాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. అభ్యర్థుల పేర్ల కంటే పార్టీ గుర్తును గుర్తుంచుకోవాలని రెండు పార్టీలూ తమ ప్రచారంలో పదే పదే చెబుతున్నాయి. ఈ కన్ఫ్యూజన్ చివరికి ఎవరికి లాభం చేస్తుందన్నది ఆసక్తిగా మారింది. సూర్యాపేట జిల్లా నేరేడుచర్లలో ఇంకో ఆసక్తికర విషయం కనిపిస్తోంది.

83 ఏళ్ల మహిళా రైతు దొండపాటి కాంతమ్మ ఎన్నికల బరిలోకి దిగింది. ఈ విషయం అక్కడ అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. వయస్సు పెరిగినా ఉత్సాహం తగ్గలేదని నిరూపిస్తూ... వ్యవసాయ పనులతో పాటు ప్రజల మధ్య చురుగ్గా ఉండే ఆమె, ఎనిమిదో వార్డు నుంచి బీఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్నారు. ఇదే మున్సిపాలిటీలో మూడో వార్డులో ఆమె కుమారుడు కూడా పోటీలో ఉండటం కుటుంబ రాజకీయానికి ఓ సింపుల్ ఎగ్జాంపుల్. మిర్యాలగూడలో తండ్రీ-కొడుకులు వేర్వేరు వార్డుల్లో కాంగ్రెస్ అభ్యర్థులుగా బరిలో నిలవడం కూడా స్థానికంగా చర్చకు దారి తీసింది. ఒకే కుటుంబం నుంచి ఇద్దరు నాయకులు ప్రజా తీర్పు కోరడం రాజకీయంగా ఆసక్తికర సమీకరణంగా మారింది. దేవరకొండలో అక్కాచెల్లెళ్లు ఎన్నికల రంగంలో నిలవడం మరో హైలైట్. ఐదో వార్డు నుంచి బీఆర్ఎస్ అభ్యర్థిగా జక్కుల రాజేశ్వరి పోటీ చేస్తుండగా, ఆమె అక్క కొండ్ర మల్లేశ్వరి 20వ వార్డు నుంచి స్వతంత్ర అభ్యర్థిగా బరిలో ఉన్నారు. గతంలో అదే వార్డులో గెలిచిన మల్లేశ్వరికి ఈసారి పార్టీ టికెట్ రాకపోవడంతో ఇండిపెండెంట్ గా పోటీ చేస్తోంది. భువనగిరి మున్సిపాలిటీలో అయితే రాజకీయ వ్యూహాలు కొత్త మలుపు తీసుకున్నాయి.

ఛైర్మన్ పదవి జనరల్ మహిళకు రిజర్వ్ కావడంతో ప్రధాన పార్టీల నేతలు తాము పోటీ చేయకుండా తమ భార్యలను బరిలోకి దించారు. అధికారం ఇంట్లోనే ఉండాలన్న వ్యూహంతో కుటుంబ సభ్యుల్ని ముందుకు తేవడం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. మొత్తం 35 వార్డుల్లో 17 మహిళలకు రిజర్వ్ కావడంతో మహిళా అభ్యర్థుల సంఖ్య గణనీయంగా పెరిగింది. వికారాబాద్ మున్సిపాలిటీలో ఓ అభ్యర్థి బీఆర్ఎస్ పార్టీ నుంచి ఏకగ్రీవమై.. సాయంత్రానికి కాంగ్రెస్ పార్టీలో చేరింది. వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ అధ్యక్షుడు పి.విజయకుమార్ సతీమణి విజయలక్ష్మి 15వ వార్డు నుంచి బీఆర్ఎస్ తరపున నామినేషన్ వేశారు. చివరి రోజు పోటీలో ఉన్న మిగతా అభ్యర్థులచే నామినేషన్లు ఉపసంహరింపజేశారు. దీంతో ఆమె ఏకగ్రీవమయ్యారు.

ఆ కొద్దిసేపటికే భార్యాభర్తలు ఇద్దరూ కనిపించకుండా పోయారు. బీఆర్ఎస్ నేతలు ఫోన్లు చేసినా స్పందించలేదు. ఫోన్లు స్విచాఫ్ చేసుకొని పార్టీ నాయకులకు అందుబాటులో లేకుండాపోయారు. సాయంత్రానికి వారు కాంగ్రెస్ గూటికి చేరినట్లు వచ్చిన సమాచారం అందింది. దీంతో బీఆర్ఎస్ నేతలు నివ్వెరపోయాయి. ఈ ఎన్నికల్లో మరో స్పష్టమైన ట్రెండ్ కనిపిస్తోంది. కుటుంబ రాజకీయాల పెరుగుదల. భార్యాభర్తలు, తండ్రీకొడుకులు, అక్కాచెల్లెళ్లు... ఇలా బంధుత్వాలు ప్రత్యక్ష రాజకీయ పోటీగా మారుతున్నాయి. అదే సమయంలో వృద్ధులు కూడా వెనుకడుగు వేయకుండా పోటీకి దిగడం ప్రజాస్వామ్యంపై ఉన్న విశ్వాసాన్ని సూచిస్తోంది. సో తెలంగాణ మున్సిపల్ ఎన్నికలు ఈసారి కేవలం ఓట్ల యుద్ధం మాత్రమే కాదు... సంబంధాల రాజకీయాలు, వ్యూహాల ఆట, భావోద్వేగాల పోటీగా మారాయి. పేర్లు ఒకటైనా.... కుటుంబాలు వేర్వేరు అయినా... చివరికి తీర్పు మాత్రం ఓటరుదే. ఈ ఆసక్తికర సమీకరణాల్లో విజయం ఎవరిని వరించబోతోందో చూడాలి.




## ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

**జయభేరి, దేవరకొండ :**

ఈ నెల 11న జరిగే రాష్ట్ర మున్సిపాలిటీ ఎన్నికల్లో భాగంగా నేడు దేవరకొండ పట్టణంలోని 10 వ వార్డులో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన గుద్దేటి మాధవి సత్యం అభ్యర్థి గెలుపును ఆకాంక్షిస్తూ, ఇంటింటికి ఎన్నికల ప్రచారం నిర్వహించి, మీ అమూల్యమైన ఓటు హస్తం గుర్తుపై వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్. ప్రతి క్షణం, ప్రతి నిమిషం మీ ప్రతినిధిగా — దేవరకొండ ప్రజలకు ఇచ్చిన ప్రతి వాగ్దానాన్ని నెరవేర్చడం నా ధర్మంగా భావిస్తూ, ఒక్క క్షణం కూడా వృథా చేయకుండా వడివడిగా ముందుకు సాగుతున్నాను. దేవరకొండ నియోజకవర్గ కీర్తి, ప్రతిష్ఠను రాష్ట్రవ్యాప్తంగా మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లాలనే సంకల్పంతో అహర్నిశలు కృషి చేస్తున్నాను. ఈ ప్రచారంలో మాజీ మున్సిపల్ ఛైర్మన్ ఆలంపల్లి నరసింహ ప్రజా ప్రతినిధులు, పట్టణ ముఖ్య నాయకులు, యువ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి ఎన్నికల ప్రచారానికి అపూర్వ స్పందన

- వాడ వాడలా బిజెపి శ్రేణుల విస్తృత ప్రచారం
- 5వ వార్డులో ఇంటింటి ప్రచారం చేపట్టిన బిజెపి అభ్యర్థి కన్ రెడ్డి మాలతి మాధవరెడ్డి



**జయభేరి, శామీర్ పేట్, ఫిబ్రవరి 8 :**

మున్సిపల్ ఎన్నికలకు మరో మూడు రోజులే గడువు ఉండడంతో అభ్యర్థులు పోటాపోటీగా ప్రచారంలో నిమగ్నమయ్యారు. ఇక అలియాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని లాల్ గడి మలక్ పేట్ గ్రామంలో 5వ వార్డు నుంచి బిజెపి అభ్యర్థిగా పోటీ చేస్తున్న కన్ రెడ్డి మాలతీ మాధవరెడ్డి తనదైన శైలిలో ప్రచారం నిర్వహిస్తూ ఓటర్లను ప్రసన్నం చేసుకునే పనిలో నిమగ్నమయ్యారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరిగి తనకు ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్, కాంగ్రెస్ పాలనతో ప్రజలు విసిగిపోయారని, దోచుకోవడం, దాచుకోవడం అన్న చందంగా ఆ పార్టీలు వ్యవహరిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. సుపరిపాలన కేవలం బిజెపి తోనే సాధ్యం అని, మార్పు కోసం బీజేపీ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల పుణ్యం..

## అక్కడ ఏ ఇంట్లో చూసినా కొత్త టీవీలు, ఫ్రిజ్‌లు

**జయభేరి, హైదరాబాద్, ఫిబ్రవరి 8:**




తెలంగాణ మున్సిపల్ ఎన్నికల ప్రచారం జోరుగా సాగుతోంది. ప్రధాన పార్టీలు కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ అభ్యర్థులు దుకుడుగా ప్రచారం చేస్తున్నారు. గెలుపే లక్ష్యంగా తమ వ్యూహాలకు పదునుపెడుతున్నారు. ఫిబ్రవరి 11న రాష్ట్రవ్యాప్తంగా 116 మున్సిపాలిటీలు, 7 కార్పొరేషన్లలో ఎన్నికలు జరగనుండగా నేడు సాయంత్రంతో ప్రచార పర్వం ముగియనుంది. దీంతో అభ్యర్థులు 'అసలు' ప్రచారం.. అంటే తాయిలాల పంపిణీకి సిద్ధమవుతున్నారు. ఇప్పటికే పలు మున్సిపాలిటీల్లో పంపిణీ షురూ అయింది. ఉదయం వేళల్లో మంది మార్బలం, పార్టీ నేతలు, కార్యకర్తలతో గుంపుగా ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న అభ్యర్థులు.. రాత్రి కాగానే.. ఒకరిద్దరు సన్నిహితులను వెంటబెట్టుకుని ప్రతి గడపకు వెళ్తున్నారు. ఓటర్ల కాళ్లు, వేళ్లూ మొక్కుతూ.. వారికి కావాల్సిన నజరానాలిచ్చి ప్రమాణాలు చేయించుకుంటున్నారు. రంగారెడ్డి జిల్లా చేవెళ్ల, ఆమనగల్లు, ఇబ్రహీంపట్నం, మొయినాబాద్, శంకరపల్లి, షాద్‌నగర్ మున్సిపాలిటీలకు, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో అలియాబాద్, ఎల్లంపేట్, మూడు చింతలపల్లి, సంగారెడ్డి జిల్లా ఇంద్రేశం, ఇస్నాపూర్ మున్సిపాలిటీల్లో రియల్ ఎస్టేట్ జోరుగా సాగుతుంది. దీంతో ఇక్కడ పోటీ చేసే అభ్యర్థులు ఖర్చుకు ఏమాత్రం వెనకాడటం లేదు.

మొయినాబాద్ మున్సిపాలిటీలో ఓ వార్డు అభ్యర్థి.. నలుగురు ఓటర్లున్న కుటుంబాన్ని రాత్రి పూట ఓటు అడిగేందుకు వెళ్లగా వారింట్లో పాత టీవీ కనిపించింది. దీంతో వెంటనే అనుచరులకు చెప్పి కొత్త టీవీ ఏర్పాటు చేయించారు. ఈ విషయం తెలిసిన ప్రత్యర్థి.. కొత్త ఫ్రిజ్‌తో ఆ ఇంటికి వెళ్లారు. నాలుగు ఓట్లు ఉన్న ఇంట్లో మరో రెండు ఓట్లు తనకు వేయాలని ఒట్టు పెట్టించుకున్నారు. మొయినాబాద్‌లోని సురంగల్‌లో ఏ ఇంట్లో చూసినా కొత్త టీవీలు, ఫ్రిజ్‌లు, వాషింగ్ మెషిన్లే దర్శనమిస్తున్నాయి.

ఇక శంకరపల్లి మున్సిపాలిటీలో అభ్యర్థులు అప్పటికప్పుడు టోకెన్ అమౌంట్‌గా రూ.5 వేల చొప్పున పంపిణీ చేశారు. మళ్లీ వచ్చి మరికొంత నగదు ఇస్తామని భరోసా ఇచ్చి ఓటర్లచేత ప్రమాణం తీసుకున్నారు. శంకరపల్లి మున్సిపాలిటీ జనరల్‌కు రిజర్వు కాగా.. అక్కడ గెలిస్తే తానే ఛైర్మన్ అని భావించే ఓ అభ్యర్థి మహిళలకు చీరెలు, మిక్సీలతో పాటు నగదు పంచిపెడుతున్నారు.

ఓటర్లు కూడా తెలివిగా వ్యవహరిస్తున్నారు. అభ్యర్థులు ఓడిపోతే వాటిని తిరిగి ఇమ్మంటారనే భయం వారిని వెంటాడుతోంది. దీంతో ఓడిపోతే అలా అడగవద్దని కొందరు ఓటర్లు ముందుగా భరోసా తీసుకుంటున్నారు.

ఏది ఏమైనా ప్రజాస్వామ్యంలో ఓటు అత్యంత శక్తివంతమైన ఆయుధం. అలాంటి ఆయుధాన్ని తాత్కాలిక ప్రయోజనాలకు అమ్ముకోవటం దారుణం. ఈ విషయంపై ఓటర్లు కూడా ఆలోచన చేసి మంచి చేసే వ్యక్తులను ప్రతినిధులుగా ఎన్నుకోవాలి.



## తెలంగాణలోని విద్యార్థులకు గుడ్‌న్యూస్

- ఈ వారంలో 4 రోజుల పాటు సెలవులు
- మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో సెలవులు

**జయభేరి, హైదరాబాద్, ఫిబ్రవరి 8:**

తెలంగాణలోని ప్రభుత్వ, ప్రైవేటు స్కూళ్లలో చదివే విద్యార్థులకు నిజంగా ఇది గుడ్‌న్యూసే. ఎందుకంటే వరుసగా సెలవులు రానున్నాయి. మొత్తంగా ఈ వారంలో నాలుగు రోజులు సెలవులు వచ్చే ఛాన్స్ ఉంది. అయితే ఈ సెలవులు తెలంగాణ వ్యాప్తంగా అయితే ఇందవు. కొన్ని జిల్లాలు, పట్టణాల్లో మాత్రమే సెలవులు ఉండనున్నాయి. ప్రస్తుతం రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికల ప్రక్రియ నడుస్తోంది. నేటి ప్రచార గడువు కూడా ముగియనుంది. ఈనెల 11న రాష్ట్రంలోని 116 మున్సిపాలిటీలు, 7 కార్పొరేషన్లలో ఎన్నికలు జరగనున్నాయి. దీంతో ఎన్నికల ప్రక్రియకు ఆటంకం కలగకుండా.. ఆ రోజున సెలవు ప్రకటించాలని ఎస్ఈసీ ఆదేశించింది. దీంతో విద్యాశాఖ అధికారులు ఫిబ్రవరి 11న సెలవులు ప్రకటిస్తూ అధికారిక ఉత్తర్వులు జారీ చేశారు. ఇక ఫిబ్రవరి 11న పోలింగ్ జరగనుండగా.. ఒక రోజు గ్యాప్ తర్వాత అంటే ఫిబ్రవరి 13న శుక్రవారం కౌంటింగ్ ప్రక్రియ నిర్వహించనున్నారు. ఈ కౌంటింగ్ రాష్ట్రంలోని పలు గవర్నమెంట్, ప్రైవేటు స్కూళ్లలో నిర్వహిస్తున్నారు. దీంతో కౌంటింగ్ జరిగే స్కూల్స్‌కు సైతం ఆ రోజన హాలీడే ఇవ్వనున్నారు. ఆ తర్వాత మరుసటి రోజు అంటే ఫ్రిబ్రవరి 14న రెండో శనివారం అన్న సంగతి తెలిసిందే. దీంతో ఆ రోజు కూడా సెలవు ఉంటుంది. ఇక ఫిబ్రవరి 15వ తేదీన ఆదివారం రానుంది. ఇలా మొత్తం ఈ వారంలో నాలుగు రోజుల పాటు, వరుసగా మూడు రోజుల పాటు స్కూళ్లకు సెలవులు రానున్నాయి. అయితే ఈ సెలవులు రాష్ట్రవ్యాప్తంగా ఉండవన్న విషయాన్ని విద్యార్థులు గమనించాలి. ఎన్నికలు జరిగే ప్రాంతాలు, జిల్లా కలెక్టర్ల నిర్ణయం మేరకు సెలవులు ఉండనున్నాయి.

ఇక ఇవాళ సాయంత్రం తర్వాత మున్సిపల్ ఎన్నికల ప్రచారానికి తెరపడనుంది. గత పది రోజులుగా రాష్ట్రంలోని మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో ఎన్నికల హడావుడి నెలకొంది. రాష్ట్రస్థాయి నేతలు, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు ఎన్నికల ప్రచారంలో పాల్గొని తమ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. నేటి నుంచి ప్రచారం తెరపడనుండటంతో ఇక తాయిలాల పర్వం మొదలు కానుంది. ఇప్పటికే పలు మున్సిపాలిటీల్లో అభ్యర్థులు భారీగా నగదు, మద్యం పంపిణీ చేస్తున్నట్లు తెలుస్తోంది. ఓటరు దేవుళ్లను తమ బుట్టలో వేసుకునేందుకు ఏమాత్రం ఖర్చుకు వెనుకాడటం లేదు.

## కదం కదం కట్టి కారు గుర్తుకు ఓటు వెయ్యండి

- కేసీఆర్ హయాంలోని ప్రజలు అన్నిధాలుగా అభివృద్ధి చెందారు
- ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి
- కొల్లాపూర్ మున్సిపాలిటీలో ఎన్నికల ప్రచారం
- మాజీ ఎమ్మెల్యే హర్షవర్ధన్ రెడ్డితో కలిసి ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి



**జయభేరి, షాద్ నగర్, ఫిబ్రవరి 08 :**

కదం కదం కట్టి కారు గుర్తుకు ఓటు వేయండి. గత బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులను చూసి మున్సిపల్ ఎన్నికల్లో కారు ఓటేయాలని ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి అన్నారు. కొల్లాపూర్ మున్సిపాలిటీలో బీఆర్ఎస్ ప్రభుత్వం కేసీఆర్ హయాంలో జరిగిన అభివృద్ధి ఫలాలను, సంక్షేమ కార్యక్రమాలను చూసి పట్టణ ప్రజలు కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి అన్నారు. కొల్లాపూర్ పట్టణంలో మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డితో కలిసి మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో పలు వార్డులలో ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి పాల్గొని కాంగ్రెస్ ప్రభుత్వం అమలుకాని హామీలతో అధికారంలోకి వచ్చి, ఇచ్చిన హామీలను మరిచారని ఈ మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పి బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని ఓటర్లకు వివరించారు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి. ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ వెంకటేశ్వర్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు, మున్సిపాలిటీ వార్డు అభ్యర్థులు , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఇతర కేసుల సాక్ష్యాలూ దాదాపుగా సేఫ్

- ఎఫ్ఎస్ఎల్ డైరెక్టర్ జనరల్ శిఖా గోయెల్ వెల్లడి

**జయభేరి, హైదరాబాద్ :**



తెలంగాణ రాష్ట్రంలో తీవ్ర కలకలం రేపిన ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబ్ (ఎఫ్ఎస్ఎల్)లో శనివారం చోటు చేసుకున్న అగ్ని ప్రమాదంలో ఓటుకు నోటు, ఫోన్ ట్యాపింగ్ కేసులకు సంబంధించిన ఆధారాలూ భద్రంగా ఉన్నాయని ఆ విభాగం డైరెక్టర్, సైబర్ సెక్యూరిటీ బ్యూరో (టిజిసిఎస్‌బి) డిజిపి శిఖా గోయెల్ తెలిపారు. ఆదివారం రెడ్‌హిల్స్‌లోని ఎఫ్ఎస్ఎల్ నూతన భవనంలో విలేకర్లతో ఆమె మాట్లాడుతూ ఈ ప్రమాదం కేవలం మొదటి అంతస్తులోని కంప్యూటర్ సైన్స్ ల్యాబ్ వరకే పరిమితమైందని, పైన ఇతర విభాగాలకు ఎలాంటి నష్టమూ జరగలేదని చెప్పారు. తగలబడ్డ గదిలో నుంచి చాలా వరకు వివిధ కేసులకు సంబంధించిన ఆధారాలను సురక్షితం చేశామని తెలిపారు. 2015లో ఏసిబి నమోదు చేసిన ఓటుకు నోటు కేసుకు సంబంధించిన 16 ఆధారాల విశ్లేషణ 2021లోనే జరిగిందని, ఈ నివేదిక, ఆధారాలను కోర్టుకు సమర్పించామని చెప్పారు. 2024లో పంజాగుట్ట పోలీసు స్టేషన్‌లో నమోదైన ఫోన్ ట్యాపింగ్ కేసుకు సంబంధించిన 136 ఆధారాల్లో ఏడు మినహా మిగతా వాటిని విశ్లేషించి సంబంధిత కోర్టుకు అందజేశామని, మిగతా ఏడు ఆధారాలూ భద్రంగా ఉన్నాయని తెలిపారు. దగ్ధమైన గదిలో ఉన్న వివిధ కేసులకు సంబంధించిన సాక్ష్యాలు దాదాపుగా సురక్షితంగా ఉన్నాయని, ఇంకా ఏదేని నష్టం జరిగిందా అనేది పరిశీలన జరుపుతున్నామని తెలిపారు. కొన్ని ఆధారాలు దగ్ధమైనా వాటిలోని వివరాలను తాము సేకరించగలుగుతామని చెప్పారు. ఈ ఘటన వెనుక ఏదేనీ కుట్ర ఉందా? అనే ప్రశ్నకు.. ప్రాథమికంగా షార్ట్ సర్క్యూట్ కారణంగానే ఈ ఘటన జరిగిందని భావిస్తున్నామని, అసలు కారణాలను పోలీసులు దర్యాప్తు జరిపి తేలుస్తారని ఆమె బదులిచ్చారు. ఎంత నష్టం వాటిల్లిందనే విషయాన్ని తమ ఆడిట్‌లో తేలుస్తామని చెప్పారు. ఓటుకు నోటు కేసు మొదలైన కీలకమైన కేసుల ఆధారాలను ధ్వంసం చేయడానికి ఈ కుట్ర జరిగిందనే ఆరోపణలపై తాను స్పందించనని ఆమె బదులిచ్చారు.




# ఊహించని షాక్..!

## ప్రభాస్ స్పిరిట్ సినిమా నుంచి ఆ స్టార్ నటుడు అవుట్..

రెబల్ స్టార్ ప్రభాస్ హీరోగా నటించిన రాజా సాబ్ సినిమా ఇటీవలే ప్రేక్షకుల ముందుకు వచ్చిన విషయం తెల్సిందే.. సంక్రాంతి కానుకగా ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు వచ్చింది. జనవరి 9న విడుదలైన ఈ సినిమా డివైడ్ టాక్ తెచ్చుకుంది. విడుదలకు ముందు భారీ అంచనాలు క్రియేట్ చేసిన ఈ సినిమా ప్రేక్షకులను నిరాశపరిచింది. మారుతి దర్శకత్వంలో ఈ సినిమా తెరకెక్కింది. హారర్ కామెడీ థ్రిల్లర్ గా తెరకెక్కిన ఈ సినిమాలో నిధిఅగార్వల్, రిద్ది కుమార్, మాళవికామోహనన్ హీరోయిన్స్ గా నటించారు. ఇదిలా ఉంటే ఇప్పుడు సందీప్ రెడ్డి వంగ దర్శకత్వంలో స్పిరిట్ అనే సినిమా చేస్తున్నారు. ఈ సినిమా నుంచి విడుదలైన పోస్టర్ ఆడియన్స్ మైండ్ బ్లాక్ చేసింది. అర్జున్ రెడ్డి, యానిమల్ సినిమాలతో ఇండస్ట్రీలో స్టార్ డైరెక్టర్ గా పేరు తెచ్చుకున్నారు సందీప్ రెడ్డి. ఇక ఇప్పుడు ప్రభాస్ తో స్పిరిట్ అనే సినిమా చేస్తున్నాడు సందీప్. ఈ సినిమాలో ప్రభాస్ పోలీస్ ఆఫీసర్ గా కనిపించనున్నాడని ఇప్పటికే హింట్ ఇచ్చారు సందీప్.. మొనీమధ్య విడుదల చేసిన స్పిరిట్ పోస్టర్ ఫ్యాన్స్ కు పూనకాలు తెప్పించింది. ఈ సినిమాలో త్రిప్తి డిమ్రీ హీరోయిన్ గా నటిస్తుంది. ఇదిలా ఉంటే ఇప్పుడు స్పిరిట్ సినిమా నుంచి ఓ స్టార్ నటుడు తప్పుకుంటున్నాడని టాక్ వినిపిస్తుంది. స్పిరిట్ సినిమాలో ప్రభాస్ రాజ్ కీలక పాత్రలో నటిస్తున్నాడని తెలుస్తుంది. ఈ సినిమా పోస్ట్ ప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. కాగా ఈ సినిమా నుంచి ప్రకాష్ రాజ్ తప్పుకున్నాడని ఫిలిం సర్కిల్స్ లో టాక్ వినిపిస్తుంది. ఓ సీన్ విషయంలో ఇద్దరి మధ్య డిఫరెన్స్ రావడంతో ప్రకాష్ రాజ్ సినిమా నుంచి తప్పుకున్నారని అంటున్నారు. సందీప్ రెడ్డి, ప్రకాష్ రాజ్ ఇద్దరూ ముక్కుసూటిగా మాట్లాడే వ్యక్తులు.. దాంతో ఇద్దరి మధ్య చిన్న ఇష్యు వచ్చిందని అంటున్నారు. అయితే ఈ వార్త పై ఎలాంటి అధికారిక ప్రకటన రాలేదు. త్వరలోనే దీని పై క్లారిటీ రానుంది.

# సంక్రాంతికి సోగ్గాళ్లు వస్తున్నారు



అగ్ర కథానాయకుడు అక్కినేని నాగార్జున భారీ విజయాల్లో 'సోగ్గాడే చిన్నినాయన' ఒకటి. పదేళ్ల క్రితం సంక్రాంతి కానుకగా వచ్చిన ఈ సినిమా నాగ్ కెరీర్‌లోనే భారీ వసూళ్లను రాబట్టింది. సరిగ్గా నాలుగేళ్ల క్రితం ఈ సినిమాకు సీక్వెల్‌గా 'బంగార్రాజు' విడుదలైంది. ఇందులో నాగార్జునతోపాటు ఆయన తనయుడు నాగచైతన్య కూడా భాగం కావడంతో అక్కినేని అభిమానులు ఈ సినిమాను బాగా ఎంజాయ్ చేశారు. ఇప్పుడు ఈ ఉపోద్ఘాతం దేనికంటే.. త్వరలో ఈ ఫ్రాంచైజీ నుంచి మరో సినిమా రానున్నది. ఈ విషయాన్ని ప్రతిష్టాత్మక అన్నపూర్ణ స్టూడియోస్ సంస్థ తమ ఎక్స్ ఖాతా ద్వారా పేర్కొన్నది. 'వాసివాడి తస్సాదియ్యా.. వచ్చే సంక్రాంతికి, జనవరి 15న సోగ్గాళ్లు వస్తే.. పండుగ ఇంకా కలర్‌ఫుల్‌గా ఉంటాది కదా.. డేట్ మార్క్ చేసుకోండి..' అంటూ వచ్చే సంక్రాంతి బరిలో సందడి చేయబోతున్నట్టు ఈ పోస్ట్ ద్వారా ఖరారు చేశారు. ఇది నిజంగా అక్కినేని అభిమానులకు ఓ సర్‌ప్రైజ్. ఫ్యామిలీ ఆడియన్స్‌లో మంచి క్రేజ్ ఉన్న ఈ ఫ్రాంచైజీ నుంచి వస్తున్న కొత్త సినిమా ఎలాంటి అనుభూతినిస్తుందో చూడాలి.

# ఒకే ఒక్క యాడ్‌తో నేషనల్ వైడ్ క్రేజ్..



సోషల్ మీడియాలో 'యాటిట్యూడ్ స్టార్'గా గుర్తింపు తెచ్చుకున్న చంద్రహాస్ హీరోగా నటించిన లేటెస్ట్ సినిమా 'బరాబర్ ప్రేమిస్తా'. చంద్రహాస్ పాడిన పాటతో రిలీజ్‌కు ముందే ఈ సినిమా వార్తల్లో నిలిచింది. సంపత్ రుద్ర తెరకెక్కించిన 'బరాబర్ ప్రేమిస్తా' సినిమాలో మేఘనా ముఖర్జీ హీరోయిన్ గా నటించింది. పల్లెటూరి నేపథ్యంలో సాగే ఈ లవ్ స్టోరీలో హీరోయిన్ మేఘన స్పెషల్ అట్రాక్షన్ గా నిలిచింది. సినిమాలో ఆమె లుక్స్, యాక్టింగ్ కు ఆడియెన్స్ ఫిదా అవుతున్నారు. మరి అసలీ ఎవరీ మేఘనా ముఖర్జీ? ఆమె బ్యాక్ గ్రౌండ్ ఏంటి? మేఘనా ముఖర్జీది పశ్చిమ బెంగాల్. కోల్‌కతాలో జన్మించిన ఈ బ్యూటీ.. ముంబైలో పెరిగింది. చదువుకునే సమయంలోనే మోడల్ గా కెరీర్ ప్రారంభించింది. టైటాన్, పాంటలూన్స్ వంటి ఫేమస్ బ్రాండ్లకు అంబాసిడర్ గా వ్యవహరించింది. అయితే రెండేళ్ల క్రితం ఒక యాడ్‌లో టీమిండియా మాజీ క్రికెటర్, బీసీసీఐ మాజీ అధ్యక్షుడు సౌరవ్ గంగూలీతో కలిసి నటించిందీ అందాల తార. ప్రముఖ బిస్కెట్ & బేకరీ బ్రాండ్‌లలో ఒకటైన బిస్క్ ఫామ్ కోసం చేసిన ఈ యాడ్ అప్పట్లో బాగా వైరల్ అయ్యింది. ముఖ్యంగా గంగూలీ, మేఘనా కలిసి చేసిన ఫొటోషూట్ పిక్స్ నెట్టింట బాగా ట్రెండ్ అయ్యాయి.



# చీరకట్టులో 20 ఏళ్ల సీనియర్ నటి గ్లామర్ రచ్చ..

ఆహా సినిమాతో చైల్డ్ ఆర్టిస్టుగా ఇండస్ట్రీలోకి అడుగుపెట్టిన ఆమె..ఆ తర్వాత కాస్త గ్యాప్ తీసుకుని శంకర్ దాదా ఎంబీబీఎస్, కొంచెం ఇష్టం కొంచం కష్టం, నిన్నే ఇష్టపడ్డాను, కాటమరాయుడు వంటి చిత్రాల్లో నటించి ఇండస్ట్రీలో తనదైన ముద్ర వేసింది. అంతేకాదు.. బుల్లితెరపై మొగలిరేకులు సీరియల్ ద్వారా ఓవర్ నైట్ స్టార్ అయ్యింది. ఆ తర్వాత వైదేహి పరిణయం సీరియల్లోనూ కనిపించింది. తెలుగులో పలు సీరియల్స్ చేసింది. అభిషేకం సీరియల్లో కరుణ అందానికి, అభినయానికి ప్రేక్షకులు ఫిదా అయ్యారు. అలాగే పాజిటివ్ పాత్రలతోనే కాకుండా వైదేహి పరిణయం సీరియల్లో నెగిటివ్ షేడ్స్ ఉన్న పాత్రలో నటించి ఆకట్టుకుంది. కరుణ భూషణ్ ముగ్గురు పిల్లలకు తల్లి. సీరియల్స్ కు దూరంగా ఉన్న ఆమె సోషల్ మీడియాలో మాత్రం చాలా యాక్టివ్ గా ఉంటుంది. తాజాగా చీరకట్టులో వర్షంలో తడుస్తూ ఫోటోషూట్ చేసింది కరుణ. ఈ ఫోటోస్ నెట్టింటం షేర్ చేయగా.. క్షణాల్లోనే వైరలవుతున్నాయి. దాదాపు 20 సంవత్సరాలుగా సినీరంగంలో ఉన్న ఈ బ్యూటీ.. ఇప్పటికీ చెక్కు చెదరని అందంతో కట్టిపడేస్తుంది.

# విశ్వక్ సేన్ అమ్మగారి చేతి భోజనం తిన్నా.. అర్జున్ మాటలు వింటే కళ్లు చెమర్చుతాయి.



యాక్షన్ కింగ్ చాలా ఏళ్ల తర్వాత మళ్లీ మెగాఫోన్ పట్టాడు. ఆయన దర్శకుడిగా తెరకెక్కించిన లేటెస్ట్ సినిమా 'సీతాపయనం'. ఇందులో నిరంజన్ కథానాయకుడిగా నటిస్తున్నాడు. ఇదే మూవీతో అర్జున్ కూతురు ఐశ్వర్య కూడా తెలుగులోకి హీరోయిన్ గా ఎంట్రీ ఇస్తోంది. ఇప్పటికే అన్ని హంగులు పూర్తి చేసుకున్న ఈ సినిమా ప్రేమికుల దినోత్సవం కారణంగా ఫిబ్రవరి 13న ప్రేక్షకుల ముందుకు రానుంది. అయితే మొదట ఈ మూవీ కోసం విశ్వక్ సేన్ హీరోగా ప్రకటించారు.

షూటింగ్ కూడా ప్రారంభించారు. కానీ ఏవో కారణాలతో ఈ మూవీ నుంచి తప్పుకున్నాడు విశ్వక్ సేన్. దీనిపై అప్పట్లో అర్జున్ ఈ యంగ్ హీరోపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశాడు. విశ్వక్ సేన్ కూడా తన నిర్ణయానికి గల కారణాలను కూడా చెప్పుకొచ్చాడు. అయితే ఇప్పుడు యాదృచ్ఛికంగా, విశ్వక్ సేన్ సినిమా ఫంకీతో పాటు సీతాపయనం కూడా వాలెంటైన్స్ డే స్పెషల్‌గా విడుదలవుతోంది. ఈ నేపథ్యంలో తన సినిమా ప్రమోషన్లలో పాల్గొన్న అర్జున్ విశ్వక్ సేన్ గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. గతంలో విశ్వక్‌తో జరిగిన వివాదాన్ని గుర్తు చేస్తూ ఓ యాంకర్ అడిగిన ప్రశ్నకు అర్జున్ ఇలా ఆన్సర్ ఇచ్చారు.

'మా సినిమా సీతాపయనంతో పాటు విశ్వక్ సేన్ మూవీ ఫంకీ కూడా చాలా బాగా ఆడాలని కోరుకుంటున్నాను. అతనొక యువకుడు.. తనకు చాలా భవిష్యత్ ఉంది. ఏదో మనకు కుదరలేదని అతనిపై కోపం, ద్వేషం పెంచుకోవాల్సిన అవసరం లేదు. నేను వారి అమ్మగారి చేతి భోజనం తిన్నాను. వాళ్లు బాగుండాలని కోరుకుంటాను. కాలంతో పాటు కొన్ని విషయాలను మరిచిపోతూ సంతోషంగా ముందుకు సాగాలి.

మా రెండు సినిమాలు బాగా ఆడాలని కోరుకుంటాను' అని అర్జున్ చెప్పుకొచ్చారు. తద్వారా విశ్వక్ సేన్ తో గొడవలకు దాదాపు ఫుల్ స్టాప్ పెట్టేశారు అర్జున్. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్ గా మారింది. దీనిని చూసిన నెటిజన్లు యాక్షన్ కింగ్ పై ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు. 'పెద్దరికం ఎలా ఉంటుందో చూపించారు సార్' అంటూ అర్జున్‌ను ప్రశంసిస్తూ పోస్టులు పెడుతున్నారు.

Printed and Published, Editor & Owned by **MOTHE RAGHU THIRUPATHI REDDY**, Printed at Hamara Warangal Printers and Graphics, # 25-8-182, Babuji Nagar, Kazipet, Warangal, Telangana - 506003.
Published at # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500 039. **Cell: 9391 544 889. PRGI No: TGTEL/25/A0314.** email: **jayabherinews@gmail.com, www.jayabheridaily.com**